# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

తెలంగాణ | సంపుటి : 2 | సంచిక : 240 | ఎడిటర్ : వి. శ్రీనివాసరావు | పేజీలు :8 | శనివారం 22 నవంబర్ 2025





ఓముందు నుయ్యి వెనుక గొయ్యి...

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేలపై అనర్హతా పిటిషన్లపై విచారణ ముగిసే దశలో ఉంది


ఎనిమిది మంది ఎమ్మెల్యేల క్రాస్–ఎగ్జామినేషన్ పూర్తి

దానం నాగేందర్, కడియం శ్రీహరిలుక తాజాగా నోటీసులు జారీ

# కాంగ్రెస్ కిం కర్తవ్యం

హైదరాబాద్

తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ముందు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేలపై అనర్హతా పిటిషన్లపై విచారణ ముగిసే దశలో ఉంది. సుప్రీం కోర్టు ధిక్కరణ నోటీసు జారీ చేయడంతో విచారణ వేగం పెంచారు. ఎనిమిది మంది ఎమ్మెల్యేల క్రాస్–ఎగ్జామినేషన్ పూర్తి అయింది. దానం నాగేందర్, కడియం శ్రీహరిలుక తాజాగా నోటీసులు జారీ చేశారు. వీరిద్దరి విషయం పరిస్థితి మరింత సంక్లిష్టంగా ఉంది. ఈ ఇద్దరూ పార్టీ మారినట్లు స్పష్టమైన ఆధారాలు ఉన్నాయి. పార్టీ మారలేదని పిటిషన్లు తిరస్కరించడానికి అవకాశం లేకుండా పోయింది. 10 మంది ఫిరాయింపు ఎమ్మెల్యేపై 'అంటీ–డిఫెక్షన్ లా' కింద అనర్హతా పిటిషన్లు దాఖలు చేసింది. 10వ షెడ్యూల్ ప్రకారం, పార్టీ విప్ ధిక్కరించి మరో పార్టీలోకి చేరితే అనర్హతా వేటు వేయాలి. సుప్రీం కోర్టు జూలై 31, 2025న స్పీకర్‌కు మూడు నెలల్లోపు నిర్ణయం తీసుకోమని ఆదేశించింది. అయితే, స్పీకర్ ఇంకా సమయంకోరారు. బీఆర్ఎస్ మళ్లీ సుప్రీంకోర్టులో ధిక్కరణ పిటిషన్ - మిగతా3లో



## ఐదేళ్లు సిద్ధరామయ్యనే ముఖ్యమంత్రిగా కొనసాగుతారు

- కర్ణాటక సీఎం మార్పు అంశం...
- కీలక వ్యాఖ్యలు చేసిన డీకే శివకుమార్
- గ్రూపు రాజకీయాలు చేయడం తన రక్తంలో లేదని ఉద్ఘాటన
- కాంగ్రెస్ పార్టీ 140 మంది ఎమ్మెల్యేలు నా వారే అంటూ వ్యాఖ్యలు


# 25న కేబినెట్



- రాష్ట్ర క్యాబినెట్ ఈ నెల 25 ప్రత్యేక సమావేశం
- తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్
- విద్యుత్ సంస్థలు
- గ్రామపంచాయతీ ఎన్నికలు, పార్టీ పరంగా 42% రిజర్వేషన్లు
- యాదగిరిగుట్ట దేవస్థానం బోర్డు ఏర్పాటులతో పాటు ఇతర అంశాలపై నిర్ణయం కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది
- వచ్చే నెలలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించనున్న నేపథ్యంలో ఈ భేటీ ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది.

హైదరాబాద్

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలపై నిర్ణయం తీసుకోవడానికి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఈ నెల 25న కేబినెట్ సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో గ్రామ పంచాయతీల సర్పంచ్ ఎన్నికలు, బీసీలకు 42% కోటా విషయంలో చట్టపరమైన సవాళ్లు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై ప్రాసిక్యూషన్‌కు గవర్నర్ అనుమతి వంటి కీలక అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. కేబినెట్ సమావేశం సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు రాష్ట్ర సెక్రటేరియట్‌లో జరగనుంది. ఈ నెల 26న గ్రామ పంచాయతీల సర్పంచ్ ఎన్నికలకు మొదటి నోటిఫికేషన్ జారీ చేసే అవకాశం ఉంది. - మిగతా3లో




## భారీగా ఐపీఎస్‌ల బదిలీలు

32 మంది ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ

పోలీసు శాఖలో ప్రధాన విభాగాలకు కొత్త సారథుల నియామకం

చౌహాన్‌కు అదనపు డైరెక్టర్ జనరల్ బాధ్యతలు

హైదరాబాద్

తెలంగాణలో భారీ సంఖ్యలో ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మొత్తం 32 మంది ఐపీఎస్ అధికారులను బదిలీ చేసింది. ఈ బదిలీలలో భాగంగా పోలీసు శాఖలోని ప్రధాన విభాగాలకు కొత్త సారథులను నియమించింది. - మిగతా3లో

## రేవంత్ ముఠా హవా

- 9300 ఎకరాల కుంభకోణం: కేటీఆర్
- నన్ను అరెస్ట్ చేసే ధైర్యం ఉందా
- నాలుగు లక్షల కోట్ల విలువ చేసే భూమిని కొల్లగొట్టేందుకు ముఖ్యమంత్రి రేవంత్ ముఠా ప్రయత్నిస్తోంది
- 'రాష్ట్రంలో భూములు ఎక్కడున్నా రేవంత్ ముఠా అక్కడ వాలిపోతోంది.




హైదరాబాద్

తెలంగాణలో భూకుంభకోణం జరుగుతోందని ఆరోపించారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. నాలుగు లక్షల కోట్ల విలువ చేసే భూమిని కొల్లగొట్టేందుకు ముఖ్యమంత్రి రేవంత్ ముఠా ప్రయత్నిస్తోందని సంచలన వ్యాఖ్యలు చేశారు. అలాగే, ఫార్ములా ఈ - మిగతా3లో

## చొరబాటుదారులకు కొన్ని పార్టీల అండ..

- కేంద్ర హోంమంత్రి అమిత్ షా
- కొన్ని రాష్ట్రాలు, రాజకీయ పార్టీలు చొరబాటుదారులను రక్షించేందుకు ప్రయత్నిస్తున్నాయి
- చొరబాటుదారులను అడ్డుకోవడం దేశ భద్రతకు ఎంతో కీలకం
- ప్రజాస్వామ్య పరిరక్షణకు చొరబాట్లను నిరోధించాల్సిన అవసరం ఉంది



## ప్రచారం పునరుద్ధరణకు టీవీకే సిద్ధం

- సేలం ర్యాలీకి అనుమతి ఇవ్వని పోలీసులు
- ఆ తేదీన భద్రతా కారణాలవల్ల అనుమతి ఇవ్వలేం
- భవిష్యత్తులో విజయ్ ప్రజా సమావేశాలకు అనుమతి కోరినట్లయితే కార్యక్రమం తేదీకి నాలుగు వారాల ముందుగానే దరఖాస్తు చేసుకోవాలి



## తేజస్ యుద్ధ విమానం క్రాష్

పైలట్ మృతి చెందినట్లు ప్రకటించిన ఐఏఎఫ్

దుబాయ్ ఎయిర్ షోలో కుప్పకూలిన తేజస్ యుద్ధ విమానం

ప్రదర్శన ఇస్తుండగా జరిగిన ప్రమాదంలో పైలట్ మృతి

ఘటనను అధికారికంగా ధ్రువీకరించిన భారత వాయుసేన

ప్రమాద కారణాలపై విచారణకు ఆదేశం

తేజస్ విమానానికి ఇది రెండో ప్రమాదం



# ఐదేళ్లు సిద్ధరామయ్యనే ముఖ్యమంత్రిగా కొనసాగుతారు



కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు ఊహాగానాలకు ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తెరదించారు. ఐదేళ్ల పాటు సిద్ధరామయ్యనే ముఖ్యమంత్రిగా కొనసాగుతారని, ఆయనకు తాము పూర్తిగా సహకరిస్తామని స్పష్టం చేశారు. గ్రూపు రాజకీయాలు చేయడం తన రక్తంలోనే లేదని ఆయన అన్నారు. ఎవరో కొంతమంది మాత్రమే కాదని, కాంగ్రెస్ పార్టీకి చెందిన 140 మంది ఎమ్మెల్యేలు కూడా తనవారే అని ఆయన వ్యాఖ్యానించారు. త్వరలో మంత్రివర్గ విస్తరణ ఉంటుందని సిద్ధరామయ్య చెప్పారని, ఈ నేపథ్యంలో పలువురు ఎమ్మెల్యేలు ఢిల్లీలో అధిష్ఠానం పెద్దలను కలిశారని ఆయన అన్నారు. వారు మంత్రి పదవుల కోసమే కలిసి ఉంటారని, అది సహజమేనని, ఇందులో తనకు ఎలాంటి సంబంధం లేదని అన్నారు. మంత్రి పదవి కోసం వారు ముఖ్యమంత్రిని కూడా కలిశారని, అందులో తప్పేముందని ప్రశ్నించారు. ఎమ్మెల్యేలు తమంతట తామే వెళ్లారని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన 140 మంది ఎమ్మెల్యేలు మంత్రి పదవులకు అర్హులేనని, వారికి ఏ బాధ్యత అయినా అప్పగించవచ్చని శివకుమార్ అన్నారు. ఐదేళ్లు తానే ముఖ్యమంత్రిగా ఉంటానని సిద్ధరామయ్య స్పష్టం చేశారని, ఆయనకు తాను శుభాకాంక్షలు చెబుతున్నానని అన్నారు. మేమంతా కలిసి పనిచేస్తామని అన్నారు. కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు అంశం తరచూ చర్చనీయాంశంగా మారుతోంది. డీకే శివకుమార్ వర్గానికి చెందిన పలువురు ఎమ్మెల్యేలు ఢిల్లీ బాట పట్టడంతో తాజాగా మరోసారి కర్ణాటక రాజకీయాలు వేడెక్కాయి. సిద్ధరామయ్య ముఖ్యమంత్రిగా రెండున్నర సంవత్సరాలు పూర్తి చేసుకోవడంతో డీకే శివకుమార్‌కు అవకాశం ఇవ్వాలని ఆయన వర్గం కోరుకుంటోంది. ఈ మేరకు అధిష్ఠానంపై ఒత్తిడి తేవడానికి ఎమ్మెల్యేలు ఢిల్లీకి వెళ్లారు. ఈరోజు డీకే శివకుమార్ వర్గం ఎమ్మెల్యేల బృందం ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో సమావేశం కావడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

**సీఎం మార్పు ప్రచారాన్ని కొట్టిపారేసిన సుర్జేవాలా**

నాయకత్వ మార్పుపై జరుగుతున్న ప్రచారాన్ని ఏఐసీసీ జనరల్ సెక్రటరీ రణ్?దీప్ సుర్జేవాలా తోసిపుచ్చారు. కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వానికి బీజేపీ చేస్తున్న దుష్ప్రచారమని ఆయన ఆరోపించారు. సిద్ధరామయ్య, శివకుమార్‌లతో తాను చర్చలు జరిపానని కూడా ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి మార్పు అంటూ పార్టీకి చెందిన వారెవరూ బహిరంగ ప్రకటనలు చేయవద్దని ఆయన హెచ్చరించారు.

**స్పందించిన సిద్ధరామయ్య**

నాయకత్వ మార్పుపై పార్టీ అధిష్ఠానం మాత్రమే నిర్ణయం తీసుకుంటుందని సిద్ధరామయ్య స్పష్టం చేశారు. ఖర్గే, గాంధీల నిర్ణయమే శిరోధార్యమని అన్నారు. అధిష్ఠానం మాటకు తాను, డీకే శివకుమార్ కట్టుబడి ఉంటామని తెలిపారు. మరోవైపు, ఈరోజు ఉదయం సిద్ధరామయ్య పార్టీ అధినేత ఖర్గేకు ఫోన్ చేశారు. నిత్యం ముఖ్యమంత్రి మార్పు అంశంపై మాట్లాడుతుండటం రాష్ట్రంలో పార్టీ ప్రతిష్ఠను దెబ్బతీస్తోందని ఆయన వివరించారు. ఈ అంశానికి తెరదించుతామని ఖర్గే ఆయనకు హామీ ఇచ్చారు.

**డీకే శివకుమార్‌కు ఏమైంది?**

డీకే శివకుమార్.. కర్ణాటక డిప్యూటీ సీఎంగా ఉన్నారు. అయితే గతంలో జరిగిన ఒప్పందం ప్రకారం మిగతా రెండున్నరేళ్లు డీకే శివకుమార్ సీఎం పదవి చేపట్టాలి. అయితే ఇప్పుడు డీకే స్వరం మారింది. మొత్తం ఐదేళ్లు సిద్ధరామయ్యనే సీఎంగా ఉంటారని అన్నారు. తనకు 140 ఎమ్మెల్యేల మద్దతు ఉందని అంటూనే సిద్ధరామయ్యనే మిగతా కాలం కూడా సీఎంగా కొనసాగుతారని స్పష్టం చేశారు. తామంతా సిద్ధరామయ్యకు సహకరిస్తామని తెలిపారు డీకే. మిగతా కాలం కూడా తాను సీఎంగా ఉంటానని సిద్ధరామయ్య అడిగారని, అందుకు తాను కూడా సానుకూలంగానే ఉన్నట్లు తెలిపారు. ఇక క్యాబినెట్‌ను కూడా సిద్ధరామయ్యే విస్తరించే అవకాశం ఉందన్నారు. చాలామందికి మంత్రులుగా చేయడానికి మొగ్గు చూపుతున్నారని, ఆ క్యాబినెట్ పునర్ వ్యవస్థీకరణ అనేది ఆయనే చూసుకుంటారన్నారు. క్యాబినెట్‌ను మొత్తం మార్చాలని హైకమాండ్ నిర్ణయం తీసుకుంటే అదే జరుగుతుందన్నారు. ఇక్కడ హైకమాండ్ ఆదేశాల ప్రకారమే ఉంటుంది. హైకమాండ్ ఫైనల్‌గా ఏం ఖరారు చేస్తుందో అదే జరుగుతుంది.

**గ్రూప్‌లు కట్టడం నా రక్తంలో లేదు**

'నాకు మొత్తం 140 ఎమ్మెల్యేల మద్దతు ఉంది. కానీ నాకు గ్రూప్‌లు కట్టడం చేతకాదు. అది నా రక్తంలోనే లేదు' అని అన్నారు. ఇక ఖర్గేను ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గేను ఎమ్మెల్యేలు కలవడంపై కూడా డీకే స్పందించారు. ' ఖర్గే సాబ్‌ను కలవడం అనేది ప్రతీ ఎమ్మెల్యేకు ఉన్న హక్కే. సీఎంను ఎలా కలుస్తామో.. ఖర్గే జీని కూడా అలాగే కలుస్తాం. ఢిల్లీకి వెళుతూ ఉంటాం. కలుస్తూ ఉంటాం. అది వారి హక్కు. నేనేమీ ఎవర్నీ తీసుకెళ్లి కలవను. కొంతమంది ఎమ్మెల్యేలు ఢిల్లీకి వెళ్లి ఖర్గేను కలిశారు. అది వారి హక్కు. ఇందులో నేను చెప్పేదేముంది' అని మీడియాను ఎదురు ప్రశ్నించారు.

**డీకేకు ఏమైంది?**

గత కొంతకాలంగా కాంగ్రెస్ హైకమాండ్ దగ్గర నడుస్తున్న చర్చ. కర్ణాటక తదుపరి సీఎం ఎవరు అనేది. ముందస్తు ఒప్పందం ప్రకారం.. సిద్ధరామయ్య రెండన్నరేళ్లు పూర్తి చేసుకున్నారు. అయితే తదుపరి సీఎంగా డీకే శివకుమార్‌కు ఇవ్వాలి. కానీ ఇప్పుడు మొత్తం మారిపోయింది,. మిగతా రెండున్నరేళ్లు సిద్ధరామయ్యే సీఎంగా ఉంటారని, తాము అంతా కలిసి ఆయనకు సహకారం అందిస్తామని డీకేనే చెప్పారు. అంటే ఇది హైకమాండ్ చెప్పిందా అనే ప్రశ్న ఇప్పుడు తలెత్తింది. ఇటీవల తదుపరి కర్ణాటక సీఎంగా రాష్ట్ర ప్రజా పనుల వ్యవహారాల శాఖ మంత్రి (పీడబ్ల్యూడీ) సతీష్ జార్కిహోళికే ఉన్నాయని కర్ణాటక సీఎం సిద్ధరామయ్య కుమారుడు ఎమ్మెల్సీ యతీంద్ర సిద్ధరామయ్య ఓ బాంబు పేల్చారు. దాంతో కర్ణాటక కాంగ్రెస్‌లో గ్రూప్‌లు ఉన్న సంగతి బయటపడింది. దీన్ని పసిగట్టిన హైకమాండ్.. సీఎంను మార్చకపోవడమనే ఉత్తమం అని భావించి ఉండాలి. డీకే వ్యాఖ్యలు కూడా అలానే ఉన్నాయి. తనకు ఎమ్మెల్యేల మద్దతు ఉన్నప్పటికీ, గ్రూప్‌లు కట్టడం తన రక్తంలో లేదంటూ స్పష్టం చేశారు. అదే సమయంలో సిద్ధరామయ్యే సీఎంగా ఐదేళ్లు కొనసాగుతారన్నారు. దాంతో కర్ణాటక సీఎం మార్పు ప్రచారానికి తెర పడింది. హైకమాండ్ బుజ్జగించడంతోనే డీకే శివకుమార్ వెనక్కు తగ్గారనే ప్రచారం మొదలైంది.

**సీఎంగా నేనే ఉంటా: సిద్ధరామయ్య**

ఇక కర్ణాటక సీఎం సిద్ధరామయ్య సైతం సీఎం మార్పు అంశంపై స్పందించారు. సీఎం మా ర్పు అనేది ఉండదని, మిగతా ఐదేళ్లు తానే సీఎంగా ఉంటానని సిద్ధరామయ్య స్పష్టం చేశారు. ఫలితంగా సతీష్ జార్కిహోళి కథ పక్కకు వెళ్లిపోయింది. తన వర్గంలోని సతీష్ జార్కిహోళికి సీఎం పదవిని మిగతా కాలం అప్పచెబితే బాగుంటుందని సిద్ధరామయ్య వర్గం భావించినా అది కర్ణాటక కాంగ్రెస్‌లో మరింత కాక పుట్టించే అవకాశం ఉండటంతో సిద్ధరామయ్యనే సీఎంగా కొనసాగిస్తే బాగుంటుందనే కచ్చితమైన అభిప్రాయానికి వచ్చిన తర్వాతే హైకమాండ్ ఈ నిర్ణయం తీసుకుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# ఢిల్లీ బాంబుపేలుళ్లకు హమాస్‌తో లింకులు?



ఢిల్లీ ఎర్రకోట బాంబుదాడి ఘటనపై ఎన్ఐఏ దర్యాప్తులో ఉగ్రవాదుల కుట్రకోణాలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నాయి. తాజాగా జమ్మూకశ్మీర్‌లోని కొన్ని ప్రభుత్వ ఆసుపత్రులలోని లాకర్లను ఆయుధాలు, ఇతర మందుగుండు సామాగ్రిని భద్రపరిచేందుకు టెర్రరిస్టులు ప్లాన్ చేసినట్లుగా ఎన్ఐఏ విచారణలో తేలింది. సరిగ్గా గాజాలో హమాస్ ఈ విధంగానే జరిగిందని ఒక వేళ ఈ ఉగ్రవాదులకు హామాస్‌తో లింకులున్నాయా అన్న కోణంలో దర్యాప్తు చేస్తుంది. ఆసుపత్రులంటే ఎంతో మందికి ప్రాణాలు పోసే దేవాలయాలు. అటువంటి వైద్యశాలలను ఉగ్రవాదులు సంఘ విద్రోహ చర్యలకు కేంద్రస్థానంగా ఉపయోగించుకునే ప్రయత్నం చేసినట్లు ఎన్ఐఏ దర్యాప్తులో తేలింది. ఎర్రకోట బాంబు దాడిలో అరెస్టైన మహమ్మద్ షకీల్ జమ్మూకశ్మీర్‌లోని ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తారు. అతను అరెస్టైన అనంతరం షకీల్ విధులు నిర్వహించిన ప్రభుత్వ ఆసుపత్రిలో ఎన్ఐఏ బలగాలు సోదాలు చేశాయి. ఆ ఆసుపత్రి లాకర్‌లో ఒక ఏకే-47 మిషన్ గన్‌తో పాటు మందుగుండు సామాగ్రి లభ్యమయ్యాయి. ఈ విషయంపై మరింత లోతుగా ఎన్ఐఏ విచారణ చేపట్టింది. దీంతో అనంత్ నాగ్, బారముల్లా, బుడ్గాం జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులలో ఆయుధాలు నిల్వ చేయాలని టెర్రరిస్టులు ప్లాన్ చేసినట్లు ఎన్ఐఏ విచారణలో తేలింది. ఆసుపత్రులలో మారణాయుధాలు దాచిపెడతే ఎవరికీ అనుమానం రాదనే ఉద్దేశ్యంతో ఈ ప్లాన్ చేసినట్లు దర్యాప్తు సంస్థలు అనుమానిస్తున్నాయి. సరిగ్గా ఇలాంటి ప్రణాళిక గాజాలో హామాస్ చేసిందని దానిని వీరు కాఫీకొట్టారా లేదా ఆ ఉగ్రవాద సంస్థతో ఇక్కడి ఉగ్రవాదులకు సంబంధాలున్నాయా అనే కోణంలో ఎన్ఐఏ దర్యాప్తు చేస్తోంది గాజాలో హమాస్ ఆల్ షిపా అనే ఆసుపత్రి కింద తన స్థావరాన్ని నిర్మించింది. దీనిని ఇజ్రాయిల్ సైన్యాలు గుర్తించగా అందులో పెద్దఎత్తున ఆయుధాలు బయిటపడ్డాయి. ఇప్పుడు జమ్ముకశ్మీర్‌లోనూ ఉగ్రవాదులు ఆసుపత్రులను ఆయుధాలు దాచడానికి వాడాలని ప్రయత్నించడంతో ఎన్ఐఏ వారి సంబంధాలపై అనుమానం వ్యక్తం చేస్తుంది.

## ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ కాదు.. అయినా మంత్రి!

**పట్నా:** ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా నితీశ్ కుమార్ ఎవరూ ఊహించని సర్‌ప్రైజ్ ఇచ్చారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీగా ఎన్నిక కాని యువకుడితో మంత్రిగా ప్రమాణస్వీకారం చేయించారు. ఫార్మల్ షర్ట్, జీన్స్ పాంట్ ధరించిన యువకుడు మంత్రిగా ప్రమాణం చేయడం అందరి దృష్టిని ఆకర్షించింది. దీంతో ఆ యువకుడు ఎవరనే ఆసక్తి అందరిలో నెలకొంది. అతడి పేరు దీపక్ ప్రకాశ్ రాష్ట్రీయ లోక్ మోర్చా (ఆర్ఎల్ఎం) అధ్యక్షుడు ఉపేంద్ర కుష్వాహా కుమారుడు. విదేశాల్లో చదువుకుని వచ్చిన అతడికి అనూహ్యంగా మంత్రి పదవి దక్కడం చర్చనీయాంశంగా మారింది. ఆరు నెలల్లో అతడు చట్టసభకు ఎన్నిక కావాల్సి ఉంటుంది. ఆయనను ఆర్ఎల్ఎం తరపున ఎమ్మెల్సీని చేస్తారని సమాచారం.

**చక్రం తిప్పిన ఉపేంద్ర**

ఎన్డీఏ కూటమిలో భాగస్వామిగా ఉన్న తాజా అసెంబ్లీ ఎన్నికల్లో 4 స్థానాల్లో విజయం సాధించింది. ఉపేంద్ర కుష్వాహా సతీమణి స్నేహలత.. ససారాం అసెంబ్లీ నియోజవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. నితీశ్ కుమార్ కేబినెట్‌లో ఆర్ఎల్ఎంకు దక్కే ఒక్క పదవి ఆమెకే కట్టబెడతారని ప్రచారం కూడా జరిగింది. అయితే తన వారసుడి రాజకీయ అరంగ్రేటం చేయిండానికి ఇదే సరైన సమయమని భావించిన ఉపేంద్ర సేఫ్ గేమ్ ఆడారు. తన కొడుకు దీపక్‌కు నేరుగా కేబినెట్ పదవి దక్కేలా చక్రం తిప్పారు. తన రాజకీయ వారసత్వం కొనసాగేలా దీర్ఘకాల వ్యూహంతో కుమారుడిని అనూహ్యంగా తెరపైకి తెచ్చారు. సామాజిక సమీకరణాలు కూడా దీపక్‌కు కలిసివచ్చాయి.

**చివరి నిమిషంలో తెలిసింది**

మంత్రి పదవి గురించి తనకు కూడా చివరి నిమిషంలో తెలిసిందని దీపక్ తెలిపారు. "నాకు తెలిసినంతవరకు.. మా నాన్న, పార్టీ ముఖ్య నాయకుల మధ్య జరిగిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ప్రమాణ స్వీకారం చేయడానికి కొద్దిసేపటి ముందే నాకు తెలిసి.. ఆశ్చర్యానికి లోనయ్యానని మీడియాతో చెప్పారు. యువత, మహిళల కోసం పనిచేయడం తన బాధ్యతగా భావిస్తున్నానని ప్రమాణ స్వీకారం తర్వాత అన్నారు. పార్టీ కార్యకర్తలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కాగా, అయితే నితీశ్ కుమార్, అమిత్ షా సానుకూలంగా లేకపోవడంతో వైల్డ్ కార్డ్ ఎంట్రీతో అతడికి మంత్రి దక్కిందన్న ఊహాగానాలు వచ్చాయి. బీటెక్ గ్రాడ్యుయేట్ అయిన 36 ఏళ్ల దీపక్ ఇప్పటివరకు క్రియాశీలక రాజకీయాల్లో లేరు. ససారాం నియోజకవర్గంలో తన తల్లి తరపున ప్రచారం చేసి వెలుగులోకి వచ్చారు.

## తేజస్ యుద్ధ విమానం క్రాష్...




దుబాయ్ ఎయిర్ షోలో ప్రదర్శన ఇస్తుండగా భారత వాయుసేన (%×ూఖీ%)కు చెందిన తేజస్ యుద్ధ విమానం ప్రమాదానికి గురైందని, ఈ ఘటనలో పైలట్ ప్రాణాలు కోల్పోయారని ఐఏఎఫ్ అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు శుక్రవారం 'ఎక్స్' వేదికగా ఒక ప్రకటన విడుదల చేసింది. పైలట్ మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ, పైలట్ కుటుంబానికి అండగా ఉంటామని తెలిపింది. ప్రమాదానికి గల కారణాలను నిగ్గు తేల్చేందుకు కోర్ట్ ఆఫ్ ఎంక్వైరీకి ఆదేశించినట్లు వెల్లడించింది. ప్రపంచంలోని అతిపెద్ద ఏవియేషన్ ప్రదర్శనలలో ఒకటైన దుబాయ్ ఎయిర్ షోలో ఏరియల్ డిస్‌ప్లే ఇస్తుండగా ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. తేజస్ యుద్ధ విమానానికి సంబంధించి ఇది రెండో ప్రమాదం కావడం గమనార్హం. 2001లో తొలిసారి గాల్లోకి ఎగిరినప్పటి నుంచి సుమారు 23 ఏళ్ల చరిత్రలో మొదటి ప్రమాదం 2024 మార్చిలో రాజస్థాన్‌లోని జైసల్మేర్ సమీపంలో జరిగింది. అయితే ఆ ఘటనలో పైలట్ సురక్షితంగా బయటపడ్డారు. తేజస్ 4.5వ తరం, అన్ని రకాల వాతావరణ పరిస్థితుల్లో పనిచేయగల మల్టీ-రోల్ ఫైటర్ ఎయిర్‌క్రాఫ్ట్. ఇది వైమానిక దాడులు, క్లోజ్ కంబాట్, భూమిపై దాడి వంటి పలు రకాల పాత్రలను సులభంగా నిర్వహించగలదు. ఈ దుర్ఘటనతో దుబాయ్ ఎయిర్ షోలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## ప్రచారం పునరుద్ధరణకు టీవీకే సిద్ధం



కరూర్ తొక్కిసలాట దుర్ఘటనతో నిలిచిపోయిన తమిళగ వెట్రి కళగం పార్టీ ప్రచారం మళ్లీ మొదలుకానుంది. డిసెంబర్ మొదటి వారంలో ప్రచారాన్ని పునరుద్ధరించాలని టీవీకే చీఫ్ విజయ్ నిర్ణయించారు. ఈ మేరకు డిసెంబర్ 4న సేలంలో భారీ ర్యాలీ నిర్వహించతలపెట్టారు. అయితే ఈ ర్యాలీకి పోలీసులు అనుమతి నిరాకరించారు. కార్యక్రమం కోసం సమర్పించిన దరఖాస్తును తిరస్కరించారు. ఆ తేదీన భద్రతా కారణాలవల్ల అనుమతి ఇవ్వలేమని పోలీసులు తెలిపారు. పార్టీకి ఇచ్చిన లేఖలో మాత్రం భద్రతాసిబ్బంది లేకపోవడం, ఎంత మంది ప్రజలు హాజరవుతారనే కచ్చితమైన వివరాలు లేకపోవడం వంటి అంశాలను కారణాలుగా చూపారు. భవిష్యత్తులో విజయ్ ప్రజా సమావేశాలకు అనుమతి కోరినట్లయితే కార్యక్రమం తేదీకి నాలుగు వారాల ముందుగానే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ నేపథ్యంలో టీవీకే ప్రచారాన్ని ప్రత్యామ్నాయ తేదీల్లో నిర్వహించుకునేందుకు అనుమతి కోసం త్వరలోనే దరఖాస్తు చేసుకుంటామని పార్టీ వర్గాలు తెలిపాయి. సేలం తర్వాత ఈరోడ్, కృష్ణగిరి, ధర్మపురి జిల్లాల్లో కూడా విజయ్ ప్రచారం చేయాలని యోచిస్తున్నారు.

## చొరబాటుదారులకు కొన్ని పార్టీల అండ



అక్రమంగా దేశంలోకి వస్తున్న చొరబాటుదారులను కొన్ని రాజకీయ పార్టీలు రక్షించే ప్రయత్నం చేస్తున్నాయని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు. పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీ ని ఉద్దేశించి ఆయన పరోక్షంగా ఈ వ్యాఖ్యలు చేశారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పై మమతాబెనర్జి సీఈసీ జ్ఞానేశ్వర్‌కు లేఖ రాసిన నేపథ్యంలో అమిత్ షా 'ఎక్స్' వేదికగా ఈ విధంగా స్పందించారు. కొన్ని రాష్ట్రాలు, రాజకీయ పార్టీలు చొరబాటుదారులను రక్షించేందుకు ప్రయత్నిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. చొరబాటుదారులను అడ్డుకోవడం దేశ భద్రతకు ఎంతో కీలకమని చెప్పారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు చొరబాట్లను నిరోధించాల్సిన అవసరం ఉందని, కానీ కొన్ని రాజకీయ పార్టీలు చొరబాటుదారులను సమర్థించే ప్రయత్నం చేస్తున్నాయని విమర్శించారు. అయితే ఆయన నేరుగా మమతా బెనర్జి పేరును ప్రస్తావించలేదు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని నిలిపివేయాలని విపక్షాల నుంచి డిమాండ్లు వస్తున్న నేపథ్యంలో షా పై వ్యాఖ్యలు చేశారు. కాగా, ఎస్ఐఆర్‌ను వ్యతిరేకిస్తూ మమతాబెనర్జీ సీఈసీకి లేఖ రాశారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ బెంగాల్‌లో అరాచకంగా, బలవంతంగా, ప్రమాదకరంగా సాగుతోందని ఆరోపించారు. ప్రణాళిక లేకుండా, స్పష్టమైన సమాచారం లేకుండానే ఎస్ఐఆర్ చేపట్టారని మండిపడ్డారు. ఎస్ఐఆర్‌లో పాల్గొంటున్న అధికారులు అసాధారణ పని ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని తెలిపారు.

## హాస్పిటల్ ఎమర్జెన్సీ రూమ్‌లోనే వధువుకు తాళి కట్టిన వరుడు



కొచ్చి: కేరళలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలోని ఎమర్జెన్సీ గది ఓ జంటకు పెళ్లి వేదికగా మారింది. బెడ్‌పై పడుకున్న వధువు మెడలో తాళి కట్టాడు వరుడు. వివరాల్లోకి వెళ్తే.. అలపుజకు చెందిన అవని అనే అమ్మాయి.. తుంబోలికి చెందిన వీఎం షారన్ అనే అబ్బాయి వీపీఎస్ లేక్‌షోర్ ఆస్పత్రి ఎమర్జెన్సీ రూమ్‌లో పెళ్లి చేసుకున్నారు. వాస్తవానికి తుంబోలిలో శుక్రవారం మధ్యాహ్నం ఆ జంట పెళ్లి చేసుకోవాల్సి ఉంది. అయితే బ్రైడల్ మేకప్ కోసం వధువు అవని మరో గ్రామానికి వెళ్తున్న సమయంలో రోడ్డు ప్రమాదానికి గురైంది. ఆమె కారు కంట్రోల్ తప్పి చెట్టును ఢీకొట్టింది. దీంతో ఆ అమ్మాయిని కొట్టాయం మెడికల్ కాలేజీలో చేర్పించారు. వెన్నుపూసకు గాయం కావడంతో వధువు అవనిని ఎర్నాకుళం ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. అయితే పెళ్లి ముహూర్తం మధ్యాహ్నం 12.15 నుంచి 12.30 గా ఫిక్స్ చేశారు. కానీ అవని గాయపడడంతో ఆ ముహూర్తం మిస్ అయ్యే అవకాశాలు ఉన్నాయి. అయితే రెండు కుటుంబాలు ఆ మంగళకరమైన ముహూర్తంలోనే పెళ్లి చేసుకోవాలని నిశ్చయించుకున్నాయి. దీంతో డాక్టర్ల అనుమతి తీసుకుని పెళ్లికి ఏర్పాట్లు చేశారు. ఎమర్జెన్సీ డిపార్ట్‌మెంట్‌లోనే అవని బెడ్‌పై పడుకొన్నది. ఆమె మెడలో షారన్ తాళి కట్టాడు. అనుకున్న ముహూర్తం ప్రకారమే తాళి కట్టినట్లు డాక్టర్ సుదీష్ కరుణాకరన్ తెలిపారు

## గమ్ ఫ్యాక్టరీలో భారీ పేలుడు.. 15 మంది దుర్మరణం

పాకిస్థాన్‌లోని ఓ గమ్ ఫ్యాక్టరీలో భారీ పేలుడు సంభవించింది. పంజాబ్ ప్రావిన్స్‌లోని ఫైసలాబాద్‌లోగల ఓ గమ్ ఫ్యాక్టరీలో ఒక్కసారిగా బాయిలర్ పేలిపోయింది. ఈ పేలుడులో సుమారు 15 మంది మృత్యువాతపడ్డారు. మరికొందరు గాయపడ్డారు. అయితే పేలుడుకుగల కారణాలు ఏమిటనేది ఇంకా తెలియరాలేదు. కాగా మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని స్థానిక మీడియా పేర్కొంది. పేలుడు అనంతరం ఫ్యాక్టరీ యజమాని పారిపోయాడు. స్థానిక పోలీసులు మేనేజర్‌ను అదుపులోకి తీసుకున్నారు. పేలుడు దాటికి ఫ్యాక్టరీ భవనంతోపాటు చుట్టుపక్కల ఇల్లు కూడా పాక్షికంగా ధ్వంసమయ్యాయి. ఈ ఘటనపై పంజాబ్ సీఎం మరయం నవాజ్ షరీఫ్ దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. ఘటనా ప్రాంతంలో సహాయక చర్యలకు ఆదేశించారు. కాగా పాకిస్థాన్‌లోని పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలను గాలికి వదిలేయడంతోనే తరచూ ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయిని స్థానిక మీడియా పేర్కొంటోంది. గత ఏడాది కూడా ఇదే ఫైసలాబాద్‌లో బాయిలర్ పేలుడు జరిగి 12 మంది మరణించారు. వారం క్రితం కరాచీలోని ఓ బాణసంచా తయారీ కేంద్రంలోనూ పేలుడు సంభవించి నలుగురు మృతిచెందారు.

# కాంగ్రెస్ కిం కర్తవ్యం

-మొదటిపేజీ తరువాయి

వేసింది. నవంబర్ 17న కోర్టు 'కాంటెంప్ట్' నోటీసు జారీ చేసి, "రాజకీయ పక్షపాతం లేకుండా వెంటనే నిర్ణయం తీసుకోవాలి" అని హెచ్చరించింది. దీంతో స్పీకర్ వేగాన్ని పెంచుకుని, విచారణ పూర్తి చేస్తున్నారు. డిసెంబర్ 20లోపు నిర్ణయం ప్రకటించనున్నారు. ఎనిమిది మంది ఎమ్మెల్యేలు పార్టీ మారలేదని వాంగ్మూలం ఇచ్చారు. ఎనిమిది మంది ఎమ్మెల్యేలు క్రాస్–ఎగ్జామినేషన్‌లో "మేము బీఆర్ఎస్‌లోనే ఉన్నాం" అని చెప్పారు. వారు అఫిడవిట్‌లు సమర్పించి, "పార్టీ మార లేదు, ప్రభుత్వంతో కలిసి పని చేస్తున్నాం అంతే" అని వాదించారు. బీఆర్ఎస్ వద్ద విప్ ధిక్కరణకు సంబంధించిన గట్టి ఆధారాలు లేకపోవడం వల్ల, ఈ ఎనిమిది మందిపై అనర్హతా వేటు వేయకపోవచ్చునని నిపుణులు అంచనా వేస్తున్నారు. "అంటీ–డిఫెక్షన్ లా ప్రకారం, పార్టీ మారినట్లు ప్రూఫ్ లేకుండా అనర్హతా వేయలేరు" అని నిపుణులు చెబుతున్నారు. స్పీకర్ బీఆర్ఎస్ పిటిషన్లను తిరస్కరించవచ్చు. వారు కోర్టుకు వెళ్తారా లేదా అన్నది తర్వాత విషయం. కానీస్పీకర్ అయితే నిర్మయం తీసుకుంటారు. కడియం శ్రీహరి, దానం నాగేందర్ విషయంలో బీఆర్ఎస్ వద్ద గట్టి ఆధారాలు ఉన్నాయి. శ్రీహరి కుమార్తె కాంగ్రెస్ టికెట్‌పై ఎంపీగా గెలిచారు. ఆయన తాను బీఆర్ఎస్ లో ఉన్నానని చెప్పుకునేందుకు అంగీకరించడం లేదు. నాగేందర్ 2024 లోక్‌సభ ఎన్నికల్లో సికింద్రాబాద్‌లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేశారు. ఆ విషయాన్ని కాదనలేరు. ఇద్దరూ నోటీసులకు స్పందించకుండా అదనపు సమయం అడిగారు.



ఇప్పుడు అఫిడవిట్లు సమర్పించాల్సి ఉంటుంది. ఈ ఇద్దరిపై నిర్ణయం తీసుకోవాలంటే అనర్హతా వేటు వేయాల్సిందే. అనర్హతా వేటు వేయాల్సిన పరిస్థితి వస్తే ఆ ఇద్దరితో రాజీనామాలు చేయించి ఉపఎన్నికలకు వెళ్లే అవకాశాలు ఉన్నాయని రాజకీయవర్గాలుచెబుతున్నాయి. అనర్హాత వేటు కంటే.. రాజీనామా ద్వారా ఉపఎన్నికలకు వెళ్లడం కీలకం. అయితే పార్టీ మార్పు ద్వారా వచ్చిన ఉపఎన్నికల విషయంలో ప్రజలు వ్యతిరేకంగా స్పందించడానికి అవకాశాలు ఉంటాయి. అందుకే సీఎం రేవంత్ ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపఎన్నికలు రావు అంటున్నారు. ఇలాంటి విషయాల్లో స్పీకర్ నిర్ణయమే ఫైనల్ అవుతుంది. అందుకే ఈ వివాదం.. సుప్రీంకోర్టులో కొనసాగే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి.

# జోరుగా సాగుతున్న నీళ్ల వ్యాపారం

**హైదరాబాద్ :** శుద్ధ జలం పేరిట కొందరు వ్యాపారులు మంచి నీళ్ల వ్యాపారంతో ప్రజలను నిలువు దోపిడీ చేస్తున్నారు. ప్రభుత్వం మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికీ నల్ల నీళ్లను సరఫరా చేస్తున్నా.. నీళ్ల వ్యాపారం జోరుగానే సాగుతోంది. వాటర్ ప్లాంట్ కేంద్రాల నిర్వాహ కులు ఇష్టారా జ్యంగా వ్యవహరిస్తూ.. ప్రజల ఆరోగ్యంతో చెలగాటమా డుతున్నారు. కాలంతో సంబంధం లేకుండానే నీళ్ల వ్యాపారం తో యేటా కోట్ల రూపాయల వ్యాపారం జరుగుతుంది. సుమారుగా 50శాతం మంది ప్రజలు మినరల్ వాటర్ డబ్బా నీళ్లనే వినియోగిస్తున్నట్లు తెలుస్తుంది.వేసవిలో ఈ వ్యాపారం మరింత ఊపందుకుంటుంది. ఒకప్పుడు పట్టణాలకే పరిమితమైన మినరల్ వాటర్.. ప్రస్తుతం పల్లెలకు కూడా సరఫరా అవుతుంది. ప్రతీ గ్రామంలో ఒకటి, రెండు వాటర్ ప్లాంట్లు వెలుస్తున్నాయి. గతంలో ప్రభుత్వం ఏర్పా టు చేసిన ఆర్వో ప్లాంట్లు మరమ్మతులకు నోచుకోకపోవడంతో ప్రజలు మినరల్ వాటర్ వైపే మొగ్గు చూపుతున్నారు.మిషన్ భగీరథ ద్వారా సరఫరా చేస్తున్న నీళ్లు శుద్ధ జలమని అధికారులు ఎంత చెబుతున్నా.. ప్రజలు ప ట్టించుకున్నట్లే కనిపించడం లేదు. క్షేత్రస్థాయిలో అక్రమంగా మంచినీళ్ల వ్యాపారం జరుగు తున్నా.. సంబంధిత అధికారుల పర్యవేక్షణ కనిపించడం లేదు. అంతటా నిబంధనలకు విరుద్ధంగా వాటర్ ప్లాంట్లను నడుపుతున్నా.. సంబంధిత శాఖల అధికారులు ప ట్టించుకున్న దాఖలాలే కనిపించడమే లేదు. ఏదైనా ఫిర్యాదులు వస్తే హడావుడి చేయడం, ఆ తర్వాత సైలెంట్ అయిపోవడం అధికారులకు అలవాటుగా మా రిందంటున్నారు. ఇంత జరుగుతున్నా.. జిల్లా అధికారులు పట్టించుకోకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

కొంత మంది వాటర్ ప్లాంట్ నిర్వాహకులు నేరుగా నీటిని సరఫరా చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. వాటర్ ప్లాంట్ కేంద్రాలలో నీటిని శు భ్రపర్చకుండానే సరఫరా చేస్తున్నట్లు తెలుస్తుంది. చాలా చోట్ల శుద్ధి చేయని నీటి క్యాన్లలోనే నీళ్లను నింపుతూ ఇంటింటికీ సరఫరా చేస్తున్నారు. ఆ నీటినే మినరల్ వాటర్గా భావిస్తున్న ప్రజలు అనారోగ్య సమస్యలను కొనితెచ్చుకుంటున్నారు. ప్రతీ నిత్యం ప్లాస్టిక్ డబ్బాలను శుభ్రపర్చాల్సి ఉండగా.ఏ వాటర్



ప్లాంట్ కేంద్రంలో నూ ఇలాంటి పరిస్థితి కనిపించడం లేదు. 20లీటర్ల ప్లాస్టిక్ క్యాన్ను ఆరు నెలల వరకు వినియోగిస్తే దానిని తిరిగి వాడకూడదనే నిబంధన ఉన్నప్పటికీ.. అంతటా రెండు, మూడేళ్లుగా ఒకే వాటర్ క్యాన్ను ఉపయోగిస్తూ నీటిని సరఫరా చేయ డం పరిపాటిగా మారింది. నాసిరకమైన ప్లాస్టిక్ డబ్బాలు, నొక్కులు పడి లోపలి భాగంలో నాచు, పాకురు పేరుకుపోతున్నా.. పట్టించుకోవడమే లేదని వినియోగదారులు చెబుతున్నారు. ప్లాస్టిక్ డబ్బాలు పూర్తిగా నల్లబడిపోయి అధ్వానంగా కనిపిస్తున్నా.. మార్చే ప్రయత్నం కూడా చేయడం లేదు. నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడంతో తీవ్రమైన అనారోగ్య సమస్యలకు గురయ్యే అవ కాశముందని వైద్యులు హెచ్చరిస్తున్నారు.వాటర్ ప్లాంట్ నిర్వాహకులు తన ఇంటి వద్ద, కానీ పొలంలో కానీ ఒక నీటీ బావిని (అనగా బోర్ )వేయించుకో ఇష్టారాజ్యంగా నీటిని సరఫరా చేస్తున్నా.. అడిగే వారే కరువవుతున్నారన్న అభిప్రాయాలు వ్యక్తమవు తున్నాయి. అసలు నిబంధనల ప్రకారం బీఐఎస్ (బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాం డర్డ్) నిర్దేశించిన ప్రమాణాల ప్రకారమే నీటిని శుద్ధి చేయాలి. అలాగే విశాలమైన గదులతో పాటు ఏయిర్ కండిషన్ ఉన్న గదులు, ప్రయోగశాల తప్పనిసరిగా ఉండాలి. రసాయన శాస్త్రంలో గాని, మైక్రో బయాలజీ లో కనీసం డిగ్రీ పట్టా పొందిన వారు నీటి శుభ్రతను పర్యవేక్షించాల్సి ఉంటుంది. ఎంత మోతాదులో కాల్షియం, మెగ్నిషియం ఉందో? గమనిస్తూ ఉండాలి.కానీ, ఈ నిబంధనలను పట్టించుకోవడం లేదని తెలుస్తుంది. కేవలం పదో తరగతి ఉత్తీర్ణత కాకపోయినా కొందరు యువకులను నియ మించుకొని యథేచ్ఛగా నీటివ్యాపారాన్ని నిర్వహిస్తున్నారు. అర్హత, అను భవం ఉన్న వారు ఎక్కడా కనిపించడం లేదు. అంతేకాకుండా నీటిని నింపడా నికి ముందు ప్లాస్టిక్ క్యాన్లను శుభ్రంగా కడిగి రివర్స్ ఆస్మోసిస్ వ్యవస్థ ద్వారా నీటిలో బ్యాక్టీరియాను నిర్మూలించాల్సి ఉంటుంది. ఆ తర్వాత బయోలాజికల్ బ్యాక్టీరియా పరీక్షలు జరపాలని నిపుణులు పేర్కొంటు న్నారు. అయినా ఎక్కడా ఇలాంటి నిబంధనలు పాటించిన దాఖలాలే కపిపించడం లేదు.

# పత్తి రైతులకు నిరాశేనా

**అదిలాబాద్ :** ఒకప్పుడు తెల్లబంగారంగా విరాజి ల్లిన పత్తి నేడు రైతుల జీవితాల్లో కల్లోలం సృష్టిస్తున్నది. అతివృష్టి, అనావృష్టులతో దిగుబ డులు తగ్గటం, ప్రభుత్వం ప్రకటిస్తు న్న మద్దతు ధర రైతులకు ప్రయోజనకరం గా లేకపోవటం, బహిరంగ మార్కెట్లో దళారుల జోక్యం, సిండికేట్ వ్యాపారుల కుమ్మక్కు, పాలకుల విధానాలు ఇందుకు కారణంగా ఉన్నాయి. ఇలాంటి పరిస్థితు ల మధ్య నేడు మార్కెట్లో లభిస్తున్న పత్తి ధరలు రైతాంగంలో తీవ్ర ఆందోళన కు గురి చేస్తున్నాయి.సీజన్ ఆరంభం నుంచి అన్నదాతకు కాలం పరీక్ష పెడు తూనే ఉంది. జూన్, జులై నెల లో వర్షాలు రైతులతో దాగుడు మూతలాడటంతో పాటు, మొంథా తుఫాన్ తీరని నష్టా న్ని మిగిల్చింది. మరోవైపు మార్కెట్లు, జిన్నిం గ్ మిల్లులు, సీసీఐ కొనుగోలు కేంద్రాల వద్ద పత్తి కొనుగోళ్ళ ను సోమవారం నుం చి బంద్ పెట్టారు. దీంతో పత్తిని అమ్ముకు నేందుకు వచ్చిన రైతులకు నిరాశ తప్ప డం లేదు. డబ్బులు అత్యవసరమైన రై తులు త క్కువ ధరకు దళారులకు పంట ను విక్రయించుకోవాల్సిన దుస్థితి నెలకొం ది. పత్తి రైతుల కష్టాల పై విజయ క్రాంతి కథనం..ఖర్చులు బారెడు, లాభాలు చారెడుడజిల్లాలో తెల్ల బంగారం సాగు చేసిన రై తులకు కష్టాలు తప్పట్లేదు. పెరిగిన విత్త నాలు, ఎరువుల ధరలతో పాటు సాగుకో సం ఒక్కో ఎకరానికి రూ. 40 నుంచి రూ. 50 వేల దాకా ఖర్చు చేశారు. కనీసం ఎక రానికి 10 క్వింటాళ్ల దిగుబడి వస్తే, లాభా ల మాట ఎలా ఉన్నా కనీసం పెట్టుబడుల మందమైనా వచ్చే అవకాశముంటుందని రైతులు భావించారు. ఈ క్రమంలో పంట చేతికొచ్చే సమయంలో తుపాన్ ప్రభావం తో ఏకధాటిగా కురిసిన వర్షాలకు అనేక ఎకరాలలో ప త్తి పంట తీవ్రంగా దెబ్బతి న్నది. ఖమ్మం జిల్లాలో లక్షా 79వేల 287 ఎకరాలు, భద్రా ద్రి కొత్తగూడెం జిల్లాలో లక్షా 99వేల 720 ఎకరాల్లో ఈ ఏడాది పత్తి పంట సాగైంది. వర్షాభావం, తెగుళ్లు, తుపాను వంటి సమస్యలతో దిగుబడు లు గణనీయంగా పడిపోయాయి. కేంద్ర ప్రభుత్వం 8 శాతం తేమ ఉన్న ఏ గ్రేట్ పత్తి క్వింటాలుకు రూ.7521 నిర్ణ యించింది. 9 నుంచి 12 శాతం వరకు తేమ ఉంటే ఆ పత్తిలో తేమ శాతాన్ని బట్టి మద్దతు ధరను తగ్గించి కొనుగోలు చేస్తారు. జిల్లాలోని పలు జిన్నింగ్ మిల్లు ల్లో తేమ శాతం సాధారణ స్థాయిలో ఉ న్నప్పటికీ తేమ శాతం ఎక్కువ శాతం ఉందంటూ సాకు చూపిస్తూ పత్తి రైతు లను మోసం చేస్తున్నారనే ప్రచారం జరు గుతున్నది. మరోవైపు ధాన్యం



మాదిరిగా పత్తి ఆరబెట్టుకునే పరిస్థితి ఉండదు.మా ర్కెట్కు అమ్మకానికి తెస్తే అయితే సీసీ ఐకి లేదంటే ప్రైవేట్గా అమ్ముకొని ఇంటి కి పోవాల్సిందే. ఒకసారి ఇంటి నుంచి వాహనంలో తెచ్చిన పత్తిని మళ్లీ తీసు కోపోవాలంటే కిరాయి మీద పడి రవాణా ఖర్చు తడిసి మోపెడు అవుతుంది. దీం తో తేమ పత్తి నల్లగా మారిందనే సాకుతో ప్రైవేట్ వ్యాపారులు క్వింటాకు రూ.1000 నుంచి రూ.2 వేలు తగ్గించి కొనుగోలు చేస్తు రైతుల నడ్డివిరుస్తున్నారు.ప్రభుత్వం డిమాండ్ ఉన్నచోట సకాలం లో సీసీఐ కేంద్రాలు ప్రారంభించకపోవడం దళారులకు కలిసి వచ్చింది. గ్రామాల్లో పలువురు ఫర్టిలైజర్ యజమానులు, వడ్డీ వ్యాపారులు, పత్తివ్యాపారుల అవతారం ఎత్తారు. ఏజెంట్లను నియమించుకుని తమ కు పరిచయం ఉన్న వారితో ఆయా ప్రాంతాలలో పత్తిని కొనుగోలు చేస్తున్నా రు. తమకు రవాణా ఖర్చులు తప్పడంతో పాటు అక్కడిక్కడే డబ్బులు చెల్లిస్తారనే ఉ ద్దేశంతో రైతు లు కూడా వారికే పత్తిని విక్రయించడానికి సుముఖత చూపుతు న్నా రు.దళారులు రైతులను మద్ద తు ధరలో రూ.2వేల వరకు ముంచుతు న్నారు. ఇలా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రైతులు కొట్లాది రూపాయలు నష్టపోయా రు. కాగా, పత్తిని తూకం వేసేటప్పుడు ఎలక్ట్రానిక్ కాంటాలను వినియోగిం చాల నే నిబంధన ఉన్నా, గ్రామాల్లో ఎక్కడా అవి కనిపించడం లేదు. అధికారుల నిర్ల క్ష్యం కారణంగా దళారులు పాతరకం కాం టాలను వినియోగిస్తున్నారు. పాత రకం బాట్లు వాడడంతో క్వింటాలుపై సుమారు 15 కిలోల పత్తిని అదనంగా తూకం వేస్తు న్నారని రైతులు ఆరోపిస్తున్నారు. దీంతో తాము మరింతగా నష్టపోతున్నామని వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం సీసీఐ కోనుగోలు కేంద్రాల ద్వారా పత్తి కొనుగోలు చేయాలని,దళారుల దందాకు అడ్డుకట్ట వేసి తమకు న్యాయం చేయా లని రైతులు కోరుతున్నారు.

## భారీగా ఐపీఎస్‌ల బదిలీలు

-మొదటిపేజీ తరువాయి

సీఐడీ నూతన డీజీగా పరిమళన్ నూతన్ నియమితులయ్యారు. పోలీస్ అకాడమీ డిప్యూటీ డైరెక్టర్‌గా చేతన్, మహేశ్వరం డీసీపీగా నారాయణరెడ్డి నియమితులయ్యారు. హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ ఎస్పీగా వైభవ్ గైక్వాడ్, సౌత్ జోన్ డీసీపీగా కిరణ్ కారే, మల్కాజ్ గిరి డీసీపీగా శ్రీధర్, మహబూబాబాద్ ఎస్పీగా శబరీష్, వనపర్తి ఎస్పీగా సునీత, వికారాబాద్ ఎస్పీగా స్నేహమిశ్రా, కొమరం భీం జిల్లా ఎస్పీగా నిఖితా పంత్, ములుగు ఎస్పీగా సుధీర్, భూపాలపల్లి ఎస్పీగా సంకేత్, తెలంగాణ నార్కోటిక్ ఎస్పీగా పద్మజ, నాగర్ కర్నూల్ ఎస్పీగా సంగ్రామ్ సింగ్ నియమితులయ్యారు.

**మిగతా ఐపీఎస్‌ల బదిలీల వివరాలు**

దేవేంద్ర సింగ్ చౌహాన్–మల్టీజోన్ డీసీపీగా బదిలీ
పద్మజా –సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ యాంటీ నార్కోటిక్స్ బ్యూరోగా బదిలీ
చిన్నూరి రూపేశ్–హైదరాబాద్ డీసీపీగా బదిలీ
గిరిధర్–యాంటి–నార్కోటిక్స్ బ్యూరో ఎస్పీగా బదిలీ
సంకీర్త్ –జయశంకర్ భూపాలపల్లి ఎస్పీగా బదిలీ
సుభాష్–గవర్నర్ ఏడీసీగా బదిలీ
రామ్ రెడ్డి –పెద్దపల్లి డీసీపీగా బదిలీ
అవినాష్ కుమార్–అడిషనల్ సూపరిండెంట్ ఆప్ పోలీస్ ( ఆపరేషన్స్)గా బదిలీ
కాజల్–ఉట్నూర్ అడిషనల్ ఎస్పీగా బదిలీ
రాజేష్ మీనా –ఎస్డీపీఏ బైంసాగా బదిలీ
మౌనిక –అడిషనల్ ఎస్పీ ఆదిలాబాద్ బదిలీ
మనన్ భట్ –ఏటురు నాగారం ఏఎస్పీగా బదిలీ
సాయ్ కిరణ్– ఏఎస్పీ నిర్మల్‌గా బదిలీ
రుత్విక్ –ఏఎస్పీ వేములవాడ
యాదవ్ వసుంధర–ఏసీపీ సత్తుపల్లిగా బదిలీ
శ్రీనివాస్–టీజీ ట్రాన్స్‌కో ఎస్పీగా బదిలీ
సునీత–వనపర్తి ఎస్పీగా బదిలీ
గుణశేఖర్–డీసీపీ రాచకొండ బదిలీ

## 25న కేబినెట్

-మొదటిపేజీ తరువాయి

తెలంగాణ ప్రభుత్వం, సుప్రీంకోర్టు 50% రిజర్వేషన్ పరిమితిని పాటించేందుకు, డెడికేటెడ్ బీసీ కమిషన్ నివేదిక ఆధారంగా పంచాయతీ ఎన్నికల్లో రిజర్వేషన్లను ఖరారు చేయనుంది. ఈ నివేదిక పంచాయతీలు, వార్డుల వారీగా ూఅ (సుమారు 15–16%), ూ (6–10%) మరియు ఃఅ (ప్రస్తుత 27% వరకు)లకు సిఫార్సులు చేస్తూ మొత్తం 50% మించకుండా ఉండేలా తెలంగాణ ప్రభుత్వానికి డెడికేటెడ్ కమిషన్ నివేదికసమర్పించింది. ఈసీ డిసెంబర్ 20లోపు 3 విడతల్లో 12,733 గ్రామ పంచాయతీలు 1,12,288 వార్డుల్లో పోలింగ్ నిర్వహించేందుకు సిద్ధమైంది.తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు చాలా కాలం నుంచి ఆలస్యం అవుతున్నాయి. 2023 డిసెంబర్‌లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, బీసీలకు 42% రిజర్వేషన్‌ను ప్రధాన హామీగా చేసింది. ఈ హామీని అమలు చేయడానికి ఆగస్టులో అసెంబ్లీలో 'తెలంగాణ మున్సిపాలిటీస్ (తృతీయ సవరణ) బిల్ 2025, 'తెలంగాణ పంచాయతీ రాజ్ (తృతీయ సవరణ) బిల్ 2025'లను పాస్ చేసింది. ఇవి 50% మొత్తం కోటా పరిమితిని తొలగించి బీసీలకు 42% కోటా గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు సహా అమలు చేయాలని ప్రతిపాదించాయి. అయితే, ఈ బిల్లులు గవర్నర్ పెండింగ ?లో పెట్టారు. రాష్ట్రపతికి పంపారు. అనుమతి ఆలస్యంతో, ప్రభుత్వం ఊా మి. నో. 9 జారీ చేసి 42% కోటాను అమలు చేసింది. తెలంగాణ హైకోర్టు ఈ ఊాపై స్టే ఆదేశాలు జారీ చేసింది. ఇది 50% మొత్తం కోటా పరిమితిని మేల్కొల్పింది. ఫలితంగా, రాష్ట్ర ఎన్నికల కమిషన్ (ూఇఅ) గ్రామ పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్‌ను ఆపేసింది. ఇది 14 ఓఖఆ పోస్టులు, 27 గ్రామ పంచాయ తీలు, 246 వార్డుల్లో ఎన్నికలు ఆగిపోయాయి.సుప్రీంకోర్టు హైకోర్టు ఉత్తర్వులపై స్టే ఇచ్చేందుకు నిరాకరించింకేబినెట్ సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్)పై డీఐబీ కుంభకోణం, ఇతర కేసుల్లో ప్రాసిక్యూషన్‌కు గవర్నర్ అనుమతి కోరుతూ ఈ సమావేశంలో చర్చించే అవకాశం ఉంది. రైతు భరోసా కేంద్రాలు, గిగ్ వర్కర్స్ బిల్‌లో సవరణలు, తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 ప్రారంభం వంటి అంశాలు కూడా అజెండాలో ఉన్నాయి.

## రేవంత్ ముఠా హవా..

-మొదటిపేజీ తరువాయి



కారు రేసు కేసులో తాను ఏ తప్పు చేయలేదన్నారు. తనను అరెస్ట్ చేసే ధైర్యం రేవంత్ రెడ్డి చేయడు అంటూ కామెంట్స్ చేశారు.

మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ తెలంగాణభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. 'రాష్ట్రంలో భూములు ఎక్కడున్నా రేవంత్ ముఠా అక్కడ వాలిపోతోంది. ఎంతో విలువైన భూములపై రేవంత్ కుటుంబ సభ్యుల కన్ను పడింది. బాలానగర్ పరిసరాల్లో సుమారు 9300 ఎకరాల భూకుంభకోణం జరుగుతోంది. బాలానగర్, కాటేదాన్, జీడిమెట్లతో తన వాళ్లకు రేవంత్ భూములిచ్చారు. నాలుగు లక్షల కోట్ల కుంభకోణం జరుగుతోంది. జపాన్‌లో ఉన్నప్పుడు కూడా ఆ భూమికి సంబంధించిన ఫైల్‌పై రేవంత్ ఆదేశాలు ఇచ్చారు.

**కుంభకోణంలో బీజేపీ..**

రేవంత్ భూకుంభకోణంపై బీజేపీ నేతలు స్పందించాలి. బీజేపీ కూడా కుంభకోణంలో భాగం. అందుకే స్పందించడం లేదు. ఏపీ రెడ్డి, కృష్ణారెడ్డి, కొండల్ రెడ్డి, తిరుపతి రెడ్డిలకు భూములను అప్పజెప్పే యత్నం జరుగుతోంది. కుంభకోణంపై పూర్తి అవగాహనతో మాట్లాడుతున్నాను. రేవంత్ రెడ్డి భూకుంభకోణంపై న్యాయపోరాటం చేస్తాం. రేవంత్ ప్రభుత్వంతో పాటు.. భూములు పొందినవారు ఇబ్బందులు పడతారు. పారిశ్రామికవేత్తలు సీఎం రేవంత్ రెడ్డి ట్రాప్‌లో పడొద్దు. పెరిగిన భూముల విలువను.. రేవంత్ పేటీఎంగా మార్చుకున్నారు. మెట్రో భూములు, సెంట్రల్ యూనివర్శిటీ భూములపై రేవంత్ రెడ్డి కన్ను పడింది. ప్రజల ఆస్తిని ముఖ్యమంత్రి తన కుటుంబ సభ్యులకు అప్పజెప్తున్నారు. మా ప్రభుత్వం వచ్చాక కచ్చితంగా విచారణ జరుపుతాం. ప్రతీ ప్రభుత్వం పారిశ్రామికవేత్తలకు రాయితీలు ఇస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్‌లో అతిపెద్ద భూకుంభకోణానికి తెరలేపారు. బీఆర్ఎస్ హయాంలో 2022లో భూముల రెగ్యులేషన్‌కు చట్టం తెచ్చాం. భూములకు వంద శాతం ఫీజు కట్టేలా నిబంధన చేర్చాం. వేరే వాళ్లకు అమ్ముకుంటే రెండు వందల శాతం చెల్లించాలి. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం నిబంధనలు పట్టించుకోకుండానే భూ కేటాయింపులు చేసింది. 30 శాతం కడితే రెగ్యులర్ చేస్తామని ఉత్తర్వులు ఇచ్చారు అని ఆరోపణలు చేశారు.

**నేను ఏ తప్పు చేయలేదు..**

అలాగే, ఫార్ములా ఈ కార్ రేస్ అంశంలో గవర్నర్ ప్రాసిక్యూషన్‌కి అనుమతిపై కేటీఆర్ స్పందిస్తూ..'చట్టం తన పని తాను చేసుకుంటుంది. నన్ను అరెస్ట్ చేసే ధైర్యం రేవంత్ రెడ్డి చేయడు. ఫార్ములా కారు రేసింగ్‌లో నేను ఏ తప్పు చేయలేదు. లై డిటెక్టివ్ టెస్టుకు నేను రెడీ. కారు రేసులో ఏమీ లేదని రేవంత్‌కు కూడా తెలుసు. కడియం శ్రీహరిని కాపాడి దానం నాగేందర్‌తో రాజీనామా చేయించే ప్రయత్నం చేస్తున్నారు. ముందుగా %+ఎవీజ% ఎన్నికలు వస్తాయి. తర్వాత ఉప ఎన్నికలు వస్తాయి. దానం కాంగ్రెస్ గుర్తుపై సికింద్రాబాద్ ఎంపీగా పోటీ చేసి దొరికిపోయాడు. అనర్హత వేటు పడితే.. ఇజ్జత్ పోతుందని.. రాజీనామా చేపిస్తున్నారు. సాంకేతిక సాకులు చూపి.. కడియంను కాపాడే ప్రయత్నం చేస్తున్నారు. ఖైరతాబాద్ ఉప ఎన్నిక కంటే ముందే గ్రేటర్ ఎన్నికలొస్తాయి. కాంగ్రెస్, బీజేపీలు కలిసి తెలంగాణలో ప్రభుత్వాన్ని నడిపిస్తున్నాయి. తెలంగాణలో జాయింట్ వెంచర్ ప్రభుత్వం నడుస్తుంది. మళ్ళీ ప్రభుత్వంలోకి వస్తాం.. అన్ని లెక్కలు తెలుస్తాం' అని హెచ్చరించారు.

## సంపాదకీయం

# ఎస్ఐఆర్ వివాదం.. విపక్ష ఆరోపణల్లో వాస్తవం ఎంత?

బిహార్ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా భారత ఎన్నికల సంఘం నిర్వహించిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్.) దేశవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశమైంది. కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండి కూటమి పార్టీలు దీన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. కొన్ని రాష్ట్రాలైతే ముఖ్యంగా ఎన్డీయేతర పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వాలు తమ రాష్ట్రాలలో ఎస్ఐఆర్‌ను వ్యతిరేకిస్తూ తీర్మానాలు కూడా చేయడం గమనార్హం. ఎన్నికల కమిషన్ కేంద్రంలోని బీజేపీకి అనుకూలంగా వ్యవహరిస్తోందని, విపక్షాలకు చెందిన వారి ఓట్లను తొలగి స్తుందని పెద్ద ఎత్తున ఆందోళనలు చేయడమే కాకుండా కాంగ్రెస్ అగ్రనేత ఓట్ చోరీ పేరుతో బిహార్‌లో భారీ యాత్ర కూడా నిర్వహించింది. ఈ నేపథ్యంలో విపక్షాలు తమ ఓటమికి అసలు కారణాలు విశ్లేషించుకొని భవిష్యత్తుకు బాటలు వేసుకుంటూ ప్రధాన ప్రతిపక్షంగా పోరాడుతూ ప్రజలకు చేరువైతే వచ్చే ఎన్నికల్లో అయినా విజయాన్ని సాధించే అవకాశం ఉంటుందనడంలో సందేహం లేదు. అయితే విపక్షాలు చేస్తున్న ఆరోపణలు నిజమేనా? అందుకే ఎన్‌డీయే పక్షాలు భారీ విజయాన్ని నమోదు చేశాయా అనే సందేహాలు రేకెత్తుతున్నాయి. ఎన్నికల ఫలితాలు, అధికార, విపక్షాలకు వచ్చిన, ఎన్నికల సంఘం ప్రకటించిన ఓట్ల సంఖ్యను పరిశీలిస్తే నిజానిజాలు తెలుస్తాయనడంలో సందేహం లేదు. వాస్తవానికి ప్రతి ఎన్నికలకు ముందు ఎన్నికల సంఘం ఓటర్ జాబితా సవరణ, కొత్త ఓటర్లను చేర్చడం, లేని వారిని తొలగించడం మామూలుగా నిర్వహించే ప్రక్రియే. అయితే బిహార్‌లో ప్రత్యేక పరిస్థితులు, విదేశీ అక్రమ చొరబాటుదారుల దృష్ట్యా ఎస్.ఐ.ఆర్. నిర్వహించినట్లు ఈసీ ప్రకటించింది. భారతీయులు కాని వారు, అనర్హులు ఓటేయడానికి ఎట్టి పరిస్థితుల్లో కూడా అనుమతించబోమని, అలాగే డూప్లికేట్ ఓట్లు, వలస వెళ్లిన వారి ఓట్లు తొలగించడం మామూలేనని ఈసీ ప్రకటించింది. ఇక విపక్షాల ఆరోపణల్లో నిజమెంత అనే విషయాన్ని పరిశీలిస్తే ఆర్జేడీకి 2020 ఎన్నికల్లో 97,38,855 ఓట్లు పోలవగా ఈసారి 1,15,46,055 ఓట్లు వచ్చాయి. అలాగే కాంగ్రెస్ పార్టీకి 2020 ఎన్నికల్లో 39,95,319 ఓట్లు రాగా, ఈసారి ఎన్నికల్లో ఈ సంఖ్య మరింత పెరిగి 43,74,579 ఓట్లు వచ్చాయి. అంటే ఆర్జేడీకి గతంలో కంటే 18,07,200 ఓట్లు అధికంగా రాగా, కాంగ్రెస్ పార్టీకి 3,79,260 ఓట్లు అధికంగా పోలవడం గమనార్హం. ఒకవేళ విపక్షాలు ఆరోపించినట్లుగా ఎస్.ఐ.ఆర్. ద్వారా ఎన్నికల సంఘం కేంద్రంలోని బీజేపీకి అనుకూలంగా వ్యవహరించినట్లయితే ప్రధాన విపక్ష కూటమి పార్టీలకు ఓట్లు భారీగా తగ్గిపోవాలి కదా అని బీజేపీ అనుకూల వర్గాలు వాదిస్తున్నాయి. అనర్హులైన వారి ఓట్లతో విపక్షాలు గెలువాలనుకోవడం శోచనీయమని వారు విమర్శిస్తున్నారు. అక్రమంగా దేశంలోకి చొర బడడమే నేరమైతే ఎన్నికల ప్రక్రియను అక్రమ ఓటింగుతో ప్రభావితం చేసే అవకాశం కల్పించాలని విపక్షాలు ఆశించడం దారుణమని వారు దుయ్యబడుతున్నారు. అలాగే 2020 ఎన్నికల్లో బీజేపీకి 82,02,067 ఓట్లు రాగా, ఈసారి ఎన్నికల్లో 1,00,81,143 ఓట్లు వచ్చాయి. అంటే బీజేపీకి కూడా 18,79,076 ఓట్లు గతంలో కంటే ఎక్కువగా వచ్చాయి. ఎన్డీయే భాగస్వామ్య పక్షమైన జేడీయూకి 2020 ఎన్నికల్లో 64,85,179 ఓట్లు రాగా, ఈసారి ఎన్నికల్లో 96,67,118 ఓట్లు పడ్డాయి. అంటే 31,81,939 ఓట్లు అధికంగా పోలయ్యాయి. వాస్తవాలు ఇలా ఉండగా ఇప్పటికీ కాంగ్రెస్, ఇండియా కూటమి పార్టీలు ఎస్.ఐ.ఆర్. నిర్వహించి ఈసీ తమకు రావాల్సిన ఓట్లను తొలగించడంతోనే బీజేపీ, ఎన్‌డీఏ పార్టీలు భారీ విజయాన్ని సాధించాయని విమర్శించడం ప్రజా తీర్పును పరిహసించడం కాక మరేమిటి? వాస్తవానికి ఎన్‌డీఏ పక్షాలలో ఉన్న ఐక్యత విపక్షాలలో లేకపోవడం ఒక కారణం కాగా తమ మిత్రపక్షాలకు ఓటు బదిలీ జరగకపోవడం మరో కారణంగా చెప్పవచ్చు. అంతేకాకుండా పొత్తు కుదరకపోవడంతో 11 స్థానాల్లో మిత్ర పక్షాలే స్నేహపూర్వక పోటీ అంటూ పోరాడటం, ఇచ్చిన హామీలు ప్రజలు నమ్మకపోవడంతో పాటు ముఖ్యమంత్రి అభ్యర్థిగా తేజస్వి యాదవ్‌ను ప్రకటించడం కూడా రాహుల్ గాంధీతో పాటు ఇండియా కూటమి మిత్రపక్షాలకు నచ్చలేదు. ఉమ్మడి మేనిఫెస్టో ప్రకటన కార్యక్రమానికి రాహుల్ గాంధీ హాజరు కాకపోవడం కూడా ఆ కూటమిలో ఉన్న విభేదాలను బయట పెట్టినట్లయింది. అంతేకాకుండా ఆర్జేడీ అరాచక పాలనను నితీశ్ కుమార్ పది హేనేళ్ల పాలనతో ప్రజలు పోల్చుకోవడం కూడా విపక్షాల ఘోర వైఫల్యానికి కారణంగా పేర్కొనవచ్చు. ఈ విషయంలో ప్రధాని నరేంద్ర మోడీతో పాటు ఎన్డీయే పక్షాల నాయకులు, ఒకవేళ ఈసారి ఎన్డీయేకు ఓటేయకపోతే జంగిల్ రాజ్ మళ్లీ వస్తుందని, ప్రజలు అభివృద్ధికి దూరమవుతారని చేసిన విమర్శలను సమర్థంగా తిప్పికొట్టడంలో ఇండియా కూటమి పార్టీలు ఘోరంగా విఫలమయ్యాయి. ఇండియా కుటమిలోని లోపాలు, నితీశ్ కుమార్ ప్రభుత్వం మహిళల ఖాతాల్లో జమ చేసిన రూ.10 వేల ఆర్థిక సహాయం కూడా ఆ పార్టీల విజయానికి బాటలు వేసింది. అంతేకాకుండా హర్ ఘర్ జల్ యోజన, ఉజ్వల గ్యాస్ యోజన, పీ.ఎం. ఆవాస్ యోజనతో పాటు ప్రధానమంత్రి మోడీపై ఉన్న విశ్వాసం కూడా ఎన్‌డీఏ పక్షాల విజయానికి కలిసి వచ్చిందని చెప్పవచ్చు. ఏది ఏమైనా విపక్షాలు తమ ఓటమికి అసలు కారణాలు విశ్లేషించుకొని భవిష్యత్తుకు బాటలు వేసుకుంటూ ప్రధాన ప్రతిపక్షంగా పోరాడుతూ ప్రజలకు చేరువైతే వచ్చే ఎన్నికల్లో అయినా విజయాన్ని సాధించే అవకాశం ఉంటుందనడంలో సందేహం లేదు.

# సంగీత సరస్వతి బాల మురళీ

ప్రపంచ ప్రజల భాష సంగీతం. మనసును కదిలించేది, మనిషిలో చైతన్యాన్ని రగిలించేది సంగీతం. శిశుర్వేత్తి... పశు ర్వేత్తి... వేత్తిగాన రసఃఫణిః అని సంగీత ప్రాధాన్యత గురించి చెప్పారు. అవధు లెరుగనిది, ఎల్లలు ఒల్లనిది, భాషాభేదాలు లేనిది. ప్రాంతీయతలు తెలియనిది సంగీతం ఒక్కటే. కర్నాటక సంగీతం అనగానే వెంటనే స్ఫురణకు వచ్చే పేరు మంగళంపల్లి బాల మురళీకృష్ణ. సంగీతాన్ని ఔపోసన పట్టిన మహాను భావుడు బాలమురళి. కీర్తనలు, ఎంకి పాటలు, తత్వాలు, లలిత గీతాలు, భక్తి గీతాలు%ొ% ఆయన పాడింది పాట, ఆలపించింది రాగం అన్నట్లుగా ఉంటుంది. వేలాది కాసెట్లు, రికార్డు విడుదల చేశారు. బాలమురళీ కేవలం గాయకుడే కాదు, వాగ్గేయకారుడు కూడా. 72 మేళ కర్తల్లో కీర్తనలు రచించిన వాగ్గేయకారుడు ఆయన.లవంగి, త్రిశక్తి, మహతి లాంటి పెక్కు రాగాలు సృష్టించిన సంగీత సరస్వతి. పద్మశ్రీ, పద్మభూషణ్, పద్మవిభూషణ్ 3 జాతీయ పురస్కారాలూ పొందిన ఏకైక వ్యక్తి బాల మురళీకృష్ణ. మంగళంపల్లి బాలమురళీకృష్ణ (జూలై 6, 1930 –నవంబర్ 22, 2016) కర్ణాటక సంగీత గాయకుడు, వయొలిన్ విద్వాంసుడు, వాగ్గేయ కారుడు, సినీ సంగీత దర్శకుడు, నటుడు గాయకుడు. 8 సంవత్సరాల అతి చిన్న వయసులోనే కచేరీ చేయడం ద్వారా బాలమేధావి అనిపించు కున్నారు. 1939నుంచీ అతను ప్రొఫెషనల్ కచేరీలు చేశారు. వయొలిన్, మృదంగం, కంజీరా లాంటి వాయిద్యాలన్నీ బాగా వాయించగలరు . భక్తప్రహ్లాద సినిమాలో నారదుడిగా, సందెని సింధూరం అనే మలయాళం సినిమాలో నటించారు. పలు చిత్రాలకు సంగీతాన్ని అందించారు. ప్రపంచ స్థాయిలో చేవెలియర్ అఫ్ ఆర్డర్ అఫ్ ఆర్ట్స్ అండ్ లెటర్స్ గౌరవాన్ని ఫ్రాన్స్ ప్రభుత్వం నుండి అందుకున్నారు. ప్రపంచ వ్యాప్తంగా 25 వేలకు పైగా ప్రదర్శనలు ఇచ్చారు. 1930, జూలై 6న మద్రాసు రాష్ట్రం లోని, తూర్పు గోదావరి జిల్లా, రాజోలు తాలూకా శంకర గుప్తంలో పట్టాభి రామయ్య, సూర్యకాంతమ్మ దంపతులకు జన్మించారు. తండ్రి స్వగ్రామం సఖినేటిపల్లి మండలం అంతర్వేదిపాలెం. పుట్టిన 15వ రోజునే తల్లి సూర్యకాంతం మరణిం చడంతోఅమ్మమ్మగారి ఊరు అయిన గుడిమెళ్ళంకలో తండ్రి ఆలనాపాలనలో పెరిగాడు. చిన్నతనంలోనే అతనిలోని సంగీత ప్రతిభను గుర్తించి ప్రోత్సహించారు.కొచ్చర్లకోట రామరాజు ఆయన మొదటి గురువు. తరువాత తమిళనాడులో పక్షితీర్థానికి చెందిన సుబ్రహ్మణం అయ్యర్ దగ్గర కొన్నాళ్ళు శిష్యరికం చేసి, మళ్ళీ పెద్దకల్లేపల్లికి వచ్చి సుసర్ల దక్షిణామూర్తి శాస్త్రి వద్ద చేరాడు. తదనంతరం ఆయన శిష్యుడైన పారుపల్లి రామకృష్ణయ్య పంతులు దగ్గర ఉన్నత స్థాయి సంగీతం నేర్చుకుని విజయవాడలో స్థిరపడ్డారు. ఆయన ప్రముఖ సంగీత కారుడు, వేణువు, వయోలిన్, వీణ విద్వాంసుడు. వయోలిన్ టీచర్ గా శంకర గుప్తంలో సంగీత తరగతులు నిర్వహించేవారు. 1938 జూలైలో ఎనిమిదేళ్ళ ప్రాయంలో విజయ వాడలో తన గురువు పారుపల్లి రామకృష్ణయ్య, ఆయన గురువు సుసర్ల దక్షిణామూర్తి పేరున ఏర్పాటు చేసిన సద్గురు ఆరాధ నోత్సవాల సందర్భంగా మొట్ట మొదటి సారిగా కచేరి చేశారు. ఇదే కార్యక్రమంలో అతని గానానికి ముగ్ధుడైన హరికథ విద్వాంసుడు ముసునూరి సత్యనారాయణ ఆయన పేరు మురళీకృష్ణకు ముందు బాల అని చేర్చి బాలమురళీకృష్ణ అని పిలిచారు.తన చిన్నప్పుడు గురువు పారుపల్లి రామక్రిష్ణయ్య వెంట తమిళనాడు అంతా తిరిగారు. అప్పట్లో ప్రతి ఊళ్ళోనూ రసికమణి అని పేరుమోసిన ఒక ధనవంతు డైన సంగీత ప్రియుడుండేవాడు. అతని మెప్పు పొంది, వాళ్ళింటో కచేరీ చేస్తేనే యువ కళాకారులకి గౌరవం దక్కేది. చిన్నవయసులో గురువు వెంట వెళ్ళిన బాలమురళి వారందరి ముందరా గాత్రం వినిపించి బహుమతులూ, ప్రశంసలూ పొందడంతో అనేక స్థానిక అవకాశాలు లభిస్తూ ఉండేవి. బాలమురళీకృష్ణ తన వృత్తి జీవితాన్ని చాలా చిన్న వయసులో ప్రారంభించారు. సంగీతంలోని అన్ని విభాగాలలోను విస్తారమైన పాండిత్యము, మంత్రముగ్దులను చేసే గాత్రం, బాణీ సమకూర్పులో ప్రత్యేక శైలి అతన్ని సంగీత సామ్రాజ్యంలో అత్యున్నత శిఖరాలకు చేర్చింది. హిందుస్తానీ సంగీతంలోని సంగీత కారులతో కలిసి పనిచేశాడు. జుగల్ బందీ తరహా కచేరీల రూపకల్పనకి ఆద్యుడు. ఈ తరహా కచేరీ మొట్టమొదట పండిట్ భీమ్ సేన్ జోషితో కలిసి, తర్వాత పండిట్ హరిప్రసాద్ చౌరాసియా, కిషోరీ అమోన్కర్, మొదలగు వారితో కూడా జుగల్ బందీ కచేరీలు చేశారు. ఈ కచేరీలు దేశంలో ప్రజాదరణ తీసుకు రావడమే కాక, సంగీతం ద్వారా దేశ సమైక్యతను పెంపొందించడానికి దోహద పడ్డాయి. 1957 జనవరి 12న విడుదలైన వరలక్ష్మీ పిక్చర్స్ వారి సతీ సావిత్రి సినిమా ద్వారా ఆయన గాయకు డుగా, సంగీత దర్శకుడిగా చిత్రరంగానికి పరిచయమైనారు. తర్వాత ఆయన గాత్రధర్మానికి అనువైన చిత్రాల్లో సంగీత దర్శకులు ఆయన చేత పాడించారు. 1967లో రోజా రమణి ప్రహ్లాదుడిగా, ఎస్. వి. రంగారావు హిరణ్య కశిపుడిగా నటించిన భక్త ప్రహ్లాద చిత్రంలో నారదుడిగా నటించారు. అదే సినిమాలో అతను ఆది అనాదియు నీవే దేవా, నారద సన్నుత నారాయణా, వరమొసగే వనమాలి పాటలు కూడా పాడారు. అలాగే నర్తనశాల చిత్రంలో అతను పాడిన సలలిత రాగ సుధారస సారం, శ్రీరామాంజ నేయ యుద్ధంలో మేలుకో శ్రీరామా, ముత్యాల ముగ్గు సినిమాలో శ్రీరామ జయరామ, గుప్పెడు మనసు చిత్రంలో మౌనమె నీ బాస ఓ మూగ మనసా, మేఘ సందేశం చిత్రంలో పాడనా వాణి కల్యాణిగా మొదలైన పాటలు బహుళ ప్రజాదరణ పొందాయి. హంసగీతెలో ఆలపించిన గీతానికి 1975లో ఉత్తమ సినీ గాయకునిగా జాతీయ సినిమా పురస్కారాలు పొందారు. 1976లో ఉత్తమ నేపథ్య గాయకుడిగా మంగళంపల్లి జాతీయ అవార్డు అందుకున్నారు. కన్నడ సినిమా మధ్వాచార్యకు అందించిన సంగీతానికి గాను 1986లో ఉత్తమ సంగీత దర్శకునిగా, 1987లో ఉత్తమ సంగీత దర్శకుడిగాను జాతీయ అవార్డును సొంతం చేసుకున్నారు. 2001లో తెలుగు విశ్వ విద్యాలయం నుండి సంగీతంలో విశిష్ట పురస్కారం అందుకున్నారు. కర్నాటక సంగీతకారులలో పద్మశ్రీ, పద్మభూషణ్, పద్మవిభూషణ్ అన్ని 3 జాతీయ పురస్కారాలూ పొందిన ఏకైక వ్యక్తి బాలమురళీకృష్ణ. జాతీయ పురస్కారాలతో పాటు ఎన్నో విశ్వవిద్యాలయాల నంచి గౌరవ డాక్టరేట్లు అందుకున్నారు. సినీ సంగీత దర్శకునిగా, సినీ గాయకునిగా జాతీయ అవార్డులు, సంగీత కళానిధి, గాన కౌస్తుభగాన, కళాభూషణ, గాన గంధర్వ, గాయక శిఖామణి, జ్ఞాన శిఖామణి, జ్ఞాన చక్రవర్తి, గాన పద్మం, నాథ జ్యోతి, సంగీత కళా సరస్వతి, నాథ మహర్షి, గంధర్వ గాన సామ్రాట్, జ్ఞాన సాగర తదితర లెక్కలేనన్ని బిరుదులు వరించాయి. ఆయన తన గాత్రంతోనే కాకుండా వయోలిన్, మృదంగం తోనూ ఖ్యాతి గడించారు. ఆయన అమెరికా, కెనడా, బ్రిటన్, ఇటలీ, ఫ్రాన్స్, రష్యా, శ్రీలంక, మలేశియా, సింగపూర్, అనేక ఇతర దేశాలలో కచేరీలు చేశారు. తెలుగులోనే కాక సంస్కృతం, కన్నడం, తమిళం, హిందీ, బెంగాలీ, పంజాబీ భాషలలో కూడా పాటలు పాడారు. అనకాపల్లిలో చివరిసారిగా కచేరీ చేశారు. ప్రపంచ వ్యాప్తంగా 25వేలకు పైగా కచేరీలు ఇచ్చిన గొప్ప గాయకుడు మంగళపల్లి బాలమురళీ కృష్ణ.

# చరిత్ర మరచిన వీరనారి

ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామం అంటే వెంటనే గుర్తుకు వచ్చేది ఝాన్సీ రాణి. 1857వ సంవత్సరం సిపాయిల తిరుగుబాటు ఒక చరిత్ర. 1857లో ఆంగ్లేయుల పరిపాలనకు వ్యతిరేకంగా జరిగిన మొదటి భారత స్వాతంత్ర్య సంగ్రామంలో ప్రముఖ పాత్ర పోషించింది ఝాన్సీ లక్ష్మీబాయి. బ్రిటిష్ పాలనకు లొంగక, వారికి తన రాజ్యం స్వాధీన పరచడానికి ససేమిరా ఇష్ట పడక, రాజ్య రక్షణ కోసం జరిగిన యుద్ధంలో ఝాన్సీ వీరోచిత పోరాటం, వీర మరణం గురించి అందరికీ తెలిసిందే. ఈ పోరాటంలో ఝాన్సీ లక్ష్మీబాయికి నమ్మిన బంటుగా, విశ్వాస పాత్రురాలిగా, ఆత్మార్పణం గావించిన ఒక వీరదళిత నారి గురించి చాలా మందికి తెలియదు. ఆమె ఝల్కారీబాయి... ఝల్కారీబాయి గురించి తెలుసుకోక పోవడం చరిత్రకు అన్యాయం జరిగినట్లే భావించాలి. ఉత్తర భారతదేశ రాజ్యమైన ఝాన్సీ అనే రాజ్యానికి రాణి లక్ష్మీ బాయి. 1857లో అలజడి రేగడంతో ఝాన్సీ పట్టణం విప్లవ కారులకు నిలయంగా మారింది. లక్ష్మీబాయి స్వచ్ఛంద సైన్యాన్ని సమీకరించడం ద్వారా ఆత్మరక్షణ బలోపేతం చేసింది. మహిళలను కూడా సైన్యంలో చేర్చుకుని వారికి ఆయుధ శిక్షణను ఇవ్వనారం భించింది. ఆమె దగ్గర సైన్యాధ్యక్షు లుగా ఉన్న వారంతా ఆమె యుద్ధం చేస్తున్న కారణానికి మద్దతుగా స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన వారే. సెప్టెంబరు, అక్టోబరు 1857 లో ఆమె ప్రక్క రాజ్యాలైన దతియా, ఓర్చా రాజ్యాల నుంచి దాడిని విజయవంతంగా ఎదుర్కొన గలిగింది. హిందువులకు ఆవు పవిత్రం, ముస్లింలకు, పంది అసహ్యం. కానీ ఆంగ్లేయులు వాడే తూటాలకు ఆవు కొవ్వును, పంది కొవ్వును వాడేవారు. అది సహించలేని సిపాయిలలో తిరుగుబాటు మొదలయ్యింది. ఇది గ్రహించిన ఆంగ్లేయులు హిందువులను, ముస్లింలను అనేక ఇబ్బందులకు గురిచేసారు. అది సహించలేని సిపాయిలు ఆంగ్లేయులపై తిరుగు బాటు చేయాలని సంకల్పించు కున్నారు. రాజ్యాన్ని ఆంగ్లేయులు ఆక్రమించుకోగా పారిపో యిన ఝాన్సీలక్ష్మీబాయి తాంత్యాతోపే మొదలైన తిరుగుబాటు దార్లతో చేయి కలిపి ఢిల్లీ, కాన్పూరు, ఔధ్ , ఝాన్సీతోపాటు అన్నీ ప్రాంతాలలో ఒకేసారి తిరుగుబాటు చేయాలని నిర్ణయించు కున్నారు. కానీ బ్రిటీష్ వారు పెట్టిన బాధలకు ఓర్వలేని మంగల్ పాండే అనే భారతసిపాయి తిరుగుబాటు చేయడంపై ఆంగ్లేయులు అప్రమత్తమై ఝాన్సీ రాణిని నిర్బంధించి ఝాన్సి రాజ్యాన్ని కైవసం చేసుకున్నారు. ఇది భారత చరిత్రలో మొదటి స్వాతంత్ర్య సంగ్రామం. భారత నారీ క్షేత్రంలో మచ్చుతునక ఝాన్సీ లక్ష్మీబాయి. అయితే ఈ సమరంలో ఝల్కారీబాయి అనే వీరనారి పాత్ర మరువలేనిది.



ఝల్కారీబాయి (నవంబరు 22, 1830 %–% 1858) భారతీయ మహిళా సైనికురాలు. 1857 సిపాయి తిరుగుబాటు సందర్భంగా జరిగిన ఝాన్సీ యుద్ధంలో ప్రముఖ పాత్ర పోషించింది. ఆమె ఝాన్సీ లక్ష్మీబాయి సైన్యంలోని మహిళా విభాగంలో సైనికురాలు. భారత స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో సిపాయి తిరుగుబాటుగా, 'ప్రథమ భారత స్వాతంత్ర్య సంగ్రామం'గా ప్రసిద్ధి గాంచిన 1857–58 నాటి వీరోచిత పోరాట ఘట్టంలో ఝాన్సీరాణి లక్ష్మీబాయికి ప్రతిరూపంగా కీలక భూమికను పోషించిన ఘనత దళిత బహుజన భూమిపుత్రిక ఝల్కారిబాయికే దక్కుతుంది. బుందేల్‌ఖండ్ ప్రాం తంలో ప్రజలు పాడుకునే జానపద బాణీల్లో ఝాన్సీలక్ష్మీబాయి సరసన ఝల్కారిబాయి సాహసాలను పాటల రూపంలో నేటికీ గుర్తు చేసుకోవడం విశేషం. ఝాన్సీ సమీపంలోని భోజ్‌లా గ్రామంలో కోరీ కులానికి చెందిన సదోవర్ సింగ్, జమునాదేవి దంపతులకు నిరుపేద వ్యవసాయ కూలీ కుటుంబంలో 1830 నవంబర్ 22న జన్మించిన ఝల్కారిబాయి వీరనారిగా ఎదిగి, నేడు దళిత బహుజనుల ఆత్మగౌరవ పతాకగా మారింది. చిన్న వయసులోనే తల్లి మరణించడంతో తండ్రి పెంపకంలో గుర్రపుస్వారీ, కత్తిసాము వంటి యుద్ధ విద్యలు నేర్చుకుంది. అడవిలో పశువులను మేపుతున్న ఝల్కారిపై దాడి చేసిన చిరుత పులిని కేవలం చేతికర్రతో చాకచక్యంగా హతమార్చిన ఘటన సంచలనం రేపింది. ఝాన్సీ లక్ష్మీబాయి సైన్యంలో ఆయుధ విభాగంలో పనిచేస్తున్న పూరణ్ సింగ్‌ను వివాహం చేసుకున్న ఝల్కారిబాయి, తదనంతర కాలంలో లక్ష్మీబాయికి సన్నిహితమై సైన్యంలో చేరి 'దుర్గావాహిని' మహిళా సాయుధ దళానికి నాయకత్వం వహించింది. సిపాయి తిరుగుబాటు సందర్భంగా శత్రుసేనలతో జరిగిన యుద్ధంలో ప్రముఖ పాత్రను పోషించి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయింది. 1858 ఏప్రిల్ 3న బ్రిటిష్ జనరల్ హగ్ రోజ్ నాయకత్వంలో బ్రిటిష్ సేనలు ఝాన్సీ రాజ్యాన్ని చుట్టు ముట్టాయి. ఆ దాడి నుంచి లక్ష్మీబాయి సురక్షితంగా తప్పిం చుకుని కల్పి ప్రాంతంలో పోరాడు తున్న తిరుగుబాటు నాయకులను కలుసు కోవడానికి అనువుగా, ఝల్కారీబాయి తానే ఝాన్సీ లక్ష్మీబాయి నంటూ కోట ముందు ప్రత్యక్షమై బ్రిటిష్ సేనలను ముప్పుతిప్పలు పెట్టింది. ఆ దాడిలో ఝాన్సీలక్ష్మీబాయి రూపంలో బందీగా పట్టుబడ్డ ఝల్కారిబాయిని గుర్తుపట్టిన బ్రిటిష్ సేనలు, తదనంతర కాలంలో ఆమెను విడిచిపెట్టారా లేదా చంపేశారా అన్నది చెప్పడానికి స్పష్టమైన ఆధారాలు లేవు. 1858 జూన్ 17,లో రెండో రోజు యుద్ధములో రాణి మరణించింది. ఈ ఝల్కారిబాయి సాహసంతో స్ఫూర్తి పొందిన దళిత బహుజన రాజకీయ పార్టీల కార్యకర్తలు క్షేత్రస్థాయిలో ఝల్కారిబాయి జీవితాన్ని, పోరాట ఘట్టాలను నాటకాలు, కథలుగా మలచి ఊరూరా ప్రచారం చేయడం జరిగింది. భారత ప్రభుత్వం, ఆమె జ్ఞాపకార్థం పోస్టల్ స్టాంపును విడుదల చేయడం గమనార్హం.

# తొలితరం వైద్యురాలు రావత్

రుక్మాబాయి రావత్ (నవంబర్ 22, 1864 – సెప్టెంబర్ 25, 1955) బ్రిటీష్ ఇండియాలో తొలి మహిళా వైద్యులలో ఒకరు. కాదంబినీ గంగూలీ, ఆనందీబాయి జోషిలు 1886లో వైద్యశాస్త్రంలో డిగ్రీ పొందిన తొలి భారతీయ మహిళలు కాగా కాదంబినీ గంగూలీ మాత్రం ప్రాక్టీసు చేపట్టింది. తద్వారా రుక్మాబాయి వైద్యవృత్తిని అవలంబించిన రెండవ మహిళగా పేరు పొందింది. చారిత్రాత్మకమైన "ఏజ్ ఆఫ్ కన్సెంట్ చట్టం 1891" ఏర్పడటానికి రుక్మాబాయి ముఖ్యకారణం. రుక్మాబాయి మహారాష్ట్రకు చెందిన ఒక వడ్రంగి కుటుంబంలో జనార్ధన్ పాండురంగ్, జయంతిబాయి దంపతులకు జన్మించింది. రుక్మా బాయికి ఎనిమిదేళ్ల వయసులో తండ్రి మరణించాడు. జయంతి బాయి తన ఆస్తినంతటిని రుక్మాబాయి పేరుమీదకు మార్పించింది. ఆమెకు 11 యేళ్ల వయసులో తల్లి ఆమెను 19 యేళ్ల దాదాజి భికాజీకి ఇచ్చి వివాహం జరిపించింది. జయంతి బాయి డా.సఖారాం అర్జున్ ను వివాహం చేసుకుంది. కానీ రుక్మాబాయి వారితో పాటు జీవిస్తూ ఫ్రీ మిషన్ చర్చ్ లైబ్రరీ పుస్తకాలను చదువుతూ విద్యను గడించింది. రుక్మాబాయి, ఆమె తల్లి ప్రార్థనా సమాజం, ఆర్య మహిళా సమాజం సభలకు వారం వారం హాజరయ్యే వారు. దాదాజి తల్లి మరణించిన తర్వాత అతడు తన మేనమామ వద్ద పెరిగాడు. అక్కడ వాతావరణం కారణంగా దాదాజీ సోమరి పోతుగా, దుర్మార్గుడిగా తయారయ్యాడు. రుక్మాబాయి తన 12వ యేట తన భర్త దాదాజీ వద్దకు వెళ్లడానికి తిరస్కరించింది. ఆమె పెంపుడు తండ్రి డా.సఖారాం అర్జున్ ఆమె నిర్ణయానికి మద్దతుగా నిలిచాడు. దానితో దాదాజీ కోర్టును ఆశ్రయించాడు. పేనీ, గిల్బర్ట్, సయానీ మొదలైన వకీళ్ల ద్వారా రుక్మాబాయి దాదాజీతో కలిసి జీవించక పోవడానికి కల కారణాలను కోర్టుకు తెలిపింది.

# సిబిఐటి ను సందర్శించిన అబిడ్స్ స్లేట్ ది స్కూల్ పదవ తరగతి విద్యార్థులు

హైదరాబాద్, (శుభోదయం న్యూస్):



హైదరాబాద్‌లోని స్లేట్ ది స్కూల్, అబిడ్స్ నుండి పదవ తరగతి విద్యార్థులు ఈరోజు చైతన్య భారతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ను సందర్శించారు. ఈ సందర్శన విద్యార్థుల్లో ఆవిష్కరణాత్మక దృక్పథం, సాంకేతిక పరిజ్ఞానం మరియు స్టార్టప్ సంస్కృతి పై అవగాహన పెంపొందించే లక్ష్యంతో నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో భాగంగా, సిబిఐటి ఐఐసి అంబాసిడర్ డా. బి.వి.ఎస్. రావు గారు విద్యార్థులకు ఇన్నోవేషన్ అండ్ డిజైన్ థింకింగ్ పై ఆసక్తికరమైన లెక్చర్ అందించారు.అదేవిధంగా, సిబిఐటి విద్యార్థి స్టార్టప్ వ్యవస్థాపకులు టి. ప్రీతమ్ రెడ్డి మరియు నీల సిద్ధార్థ్ తమ స్టార్టప్ ప్రయాణాన్ని పంచుకొని, విద్యార్థులను సృజనాత్మక ఆలోచన మరియు ఆవిష్కరణల వైపు ప్రోత్సహించారు. తరువాత విద్యార్థులు డ్రోన్ల ల్యాబ్, రోబోటిక్స్ ల్యాబ్ మరియు 3డి ప్రింటింగ్ ల్యాబ్లను సందర్శించి, ఆధునిక సాంకేతికతలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా డా. జి. మల్లికార్జునరావు, డా. జి.ఎన్.ఆర్. ప్రసాద్ మరియు డా. వై. సోలమన్ రాజ్ గారు ఐఐసీ కార్యకలాపాలు మరియు సిబిఐటి లో జరుగుతున్న ఆవిష్కరణాత్మక ప్రాజెక్టుల గురించి వివరించారు.విద్యార్థులతో పాటు స్లేట్ స్కూల్ బృందంలో నేహా సూర్యవంశి (ప్రిన్సిపాల్), రాకేష్, సంజయ్ దూబే, శ్రీనివాస్ గౌడ్, జావేద్, నెల్సన్, జావేద్ (క్రీడలు), వెంకటేష్ (క్రీడలు) మరియు రాంబాబు (రవాణా) పాల్గొన్నారు.ఈ సందర్భంలో సిబిఐటి ఐఐసి సలహాదారు ప్రొఫెసర్ ఉమాకాంత్ చౌదరి గారు మాట్లాడుతూ, ఈ తరహా సందర్శనలు విద్యార్థుల్లో భవిష్యత్తు శాస్త్ర మరియు ఆవిష్కరణ రంగాలపై ఆసక్తిని పెంపొందిస్తాయని అన్నారు. సిబిఐటి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి.వి. నరసింహులు గారు మాట్లాడుతూ, పాఠశాల స్థాయిలోనే ఇన్నోవేట్ చేయాలనే ఆలోచనను పెంపొందించాల్సిన అవసరం ఉందని, సిబిఐటి ఇందుకు ఎల్లప్పుడూ తోడ్పడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమం చివర్లో విద్యార్థులతో ఓ ఇంటరాక్టివ్ సెషన్ నిర్వహించగా, వారు సిబిఐటిలో చూసిన సాంకేతిక పరికరాలు, ప్రయోగశాలలు గురించి ఉత్సాహం వ్యక్తం చేశారు.

# ఈనెల 25న పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించనున్న ఎన్నికల సంఘం

రామగుండం మండలం రిపోర్టర్–(శుభోదయం న్యూస్):

రాష్ట్రంలో గ్రామపంచాయతీ ఎన్నికల కోసం బీసీ డెడికేటెడ్ కమిషన్? నివేదిక ఆధారంగా రిజర్వేషన్లను ఖరారు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశిం చింది. పంచాయతీరాజ్? చట్టం–2018 సవరణ దృష్ట్యా గత పంచాయతీ ఎన్నికల్లో ఉన్న రిజర్వేషన్లన్నీ ఈసారి మార తాయని తెలిపింది. ఎన్నికల్లో 50 శాతం మేరకు రిజర్వేషన్లు, మిగిలిన 50 శాతం జనరల్ కేటగిరీ స్థానాలుంటాయి. 2024 సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కులసర్వే ఎస్?ఈఈఈ పీసీ, 2024 ప్రకారం బీసీ డెడికేటెడ్ కమిషన్ ఇచ్చే నివేదిక ఆధారంగా రిజర్వేషన్లు ఖరారు చేయాలి. ఎస్సీ, ఎస్టీలకు 2011 జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లను కేటాయించాలి. రాష్ట్ర ఎన్నికల సంఘం కూడా పంచాయతీ ఎన్నికల నిర్వహణకు వేగంగా ఏర్పాట్లు చేస్తోంది. ప్రభుత్వం రిజర్వేషన్లు ఖరారు చేస్తే ఈ నెల 24న హైకోర్టులో విచారణ పూర్తికాగానే 25వ తేదీన షెడ్యూల్ ప్రకటించాలని ఎస్?ఈసీ భావిస్తోంది. 3 విడతల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహించేలా రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రణాళిక సిద్ధం చేసింది. డిసెంబరు 17 వరకు వార్డు సభ్యులు, సర్పంచ్?ల ఎన్నికలు పూర్తి చేసేలా కసరత్తు చేస్తోంది. రాష్ట్రంలో 12,760 పంచాయతీలు, 1,13,288 వార్డులు ఉన్నాయి. మధ్యాహ్నం వరకు పోలింగ్ నిర్వహించి అదేరోజున ఫలితాలు ప్రకటించేలా ఎస్?ఈసీ ఏర్పాట్లు చేస్తోంది. రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణికుముదినీ గురువారం ఉన్నతాధికారు లు, కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పంచాయతీ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని సూచించారు. ఓటర్ జాబితా లో తప్పులను సరిదిద్దే ప్రక్రియ గురువారం ప్రారంభించారు. ఈనెల 23న ఓటర్ల తుది జాబితా ప్రచురించనున్నా రు.బ్యాలెట్ బాక్సులు, ఇంకా తదితర ఎన్నికల సామగ్రిని ఇదివరకే ఎన్నికల సంఘం సేకరించింది. బీసీ రిజర్వేషన్లపై కోర్టులో వివాదం తేలిన తర్వాతే ఎంపీటీసీ, జెడ్పీ టీసీ ఎన్నికలు జరపాలని




మంత్రివర్గం నిర్ణయించింది.

# నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న బంగారం లోన్ సంస్థలపై చర్యలు తీసుకోవాలని బాధితులు ఆవేదన






గోదావరిఖని టౌన్, రిపోర్టర్–(శుభోదయం న్యూస్):

గోదావరిఖనిలోని బంగారం లోన్లు ఇచ్చే వివిధ ప్రైవేటు గోల్డ్ లోన్స్ అధికారులు కస్టమర్లకు తక్కువ వడ్డీ లోను చేస్తామని ఆశపెట్టించి అధిక వడ్డీ దోచుకుంటూ సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారు కస్టమర్లను వేధింపులకు గురిచేస్తున్నారు. కస్టమర్ల అవసరాల కోసము బంగారాన్ని కుదబెట్టడం కొరకు వివిధ ఫైనాన్స్ బంగారం లోను ఆఫీసులను ఆశ్రయించగా పెద్ద అమౌంట్ కలిగిన బంగారాన్ని రిలీజ్ చేయమంటే అమౌంట్ కట్టినా కూడా రిలీజ్ చేయ కుండా వేధింపులకు గురి చేస్తున్న నిర్వాహకులు కొన్ని ప్రైవేట్ కంపెనీ నిర్వాహకులు స్కీముల పేరు మీద ఈ విధంగా ఒక నెల, మూడు నెలలు, ఆరు నెలలు, ఈ విధంగా స్కీములు ఉన్నాయని ప్రలోభాలకు గురిచేస్తూ వారి దగ్గర లేనప్పటికీ మూడు నెలలకి పెట్టించి దాన్ని కస్టమర్ మూడు నెలలోపున కట్టకపోతే బంగారాన్ని సీజ్ చేస్తామని వేలంపాట వేస్తామని భయ భ్రాంతులకు గురి చేస్తున్నారు కొన్ని కంపెనీలు గోల్డ్ లోన్ పేరుతో ఉన్న కంపెనీలు కస్టమర్ అవసరాలను ఆసరాగా చేసుకుని అదనంగా ఒక లక్ష రూపాయలు ఇస్తామని పర్సనల్ లోన్ ఇస్తామని కేవలం పర్సనల్ లోన్ కు తీసుకోవాల్సిన 2% ఇంట్రెస్ట్ ను టోటల్ 11 లక్షలకు 22 వేల రూపాయలు అదనంగా వడ్డీలతో దోచుకుంటున్నారు. ఇలాంటి బంగారంలోని ఫైనాన్స్ పైన ఆర్.బి.ఐ అధికారులు మరియు కేంద్ర ప్రభుత్వం చర్య తీసుకోవాలని బాధితులు కోరుకుంటున్నారు.

# స్కూల్ కాంప్లెక్స్ సమావేశాన్ని పరిశీలించిన డీఈవో

మెదక్ జిల్లా ప్రతినిధి, బాలా గౌడ్ (శుభోదయం న్యూస్):





నూతనంగా జిల్లా విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టిన ఆల్ల విజయ శుక్రవారం తూప్రాన్ లో జరుగుతున్న కాంప్లెక్స్ సమావేశానికి హాజరయ్యారు.ఈ సమావేశంలో ఉపాధ్యాయులకు ఎఫ్ఎల్ఎన్ గురించి అలాగే ఎఫ్ఎల్ఎస్ గురించి వివరించారు.ప్రతి విద్యార్థికి కనీస సామర్థ్యాల గురించి అవగాహన చేయాలని ప్రతి విద్యార్థి చదువులో ముందుండాలని విద్యార్థి పట్ల ఉపాధ్యాయులు శ్రద్ధ తీసుకోవాలని జనవరిలో జరిగే ఎఫ్ఎల్ఎస్ గురించి విద్యార్థులకు అవగాహన కలిగించాలని సూచించారు. జెడ్పిహెచ్ఎస్ బాయ్స్ స్కూల్లో జరిగే పదవతరగతి విద్యార్థులకు జరిగే ప్రత్యేక తరగతులను పరిశీలించారు. పదవతరగతి విద్యార్థులకు చదువు పట్ల శుద్ధ వహించాలని ప్రతిరోజు పాఠశాలకు రావాలని మార్చిలో జరగబోయే పరీక్షలకు విద్యార్థులు సన్నద్ధం కావాలని సూచించారు. నూతన డీఈవోగా బాధ్యతలు స్వీకరించిన విజయను ప్రిన్సిపాల్ లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి డాక్టర్ పార్వతి సత్యనారాయణ మండల ప్రాథమిక పాఠశాల ప్రిన్సిపాల్ పట్లురి లక్ష్మణ్ అలాగే ఉపాధ్యాయులు జెడ్పిహెచ్ఎస్ బాయ్స్ స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మంత్రి సీతక్క కి వినతిపత్రం

తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్, (శుభోదయం న్యూస్), నవంబర్ 21:



బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ రక్షణ కల్పించిన తర్వాతే ఎన్నికలు జరపాలి.జిల్లా కేంద్రానికి విచ్చేసిన పంచాయతీ రాజ్ శాఖ,జిల్లా ఇంచార్జీ మంత్రికి బీసీ జేఏసీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేత.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పార్టీ పరంగా ఇచ్చే రిజర్వేషన్లు మాకు వద్దు,బిసి లకు చట్టబద్ధంగా రాజ్యాంగ సవరణ ద్వారా 9వ్ షెడ్యూల్ లో చేర్చిన తరవాతే స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని కోరారు.డిసెంబరు లో జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లోపు రేవంత్ రెడ్డి నేతృత్వంలో అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి కేంద్రప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి చట్టబద్ధంగా బిల్లు ఆమోదం పొందేలా చూడాలని అన్నారు.కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఎన్నికల సమయంలో రాష్ట్రంలో ఇచ్చిన మాట ప్రకారం ఎవరి వాటా వారికి దక్కాలని,బీసీ రిజర్వేషన్లు దామాషా ప్రకారం ఉండేలా చూడాలనే మాట నిలబెట్టుకోవాలన్నారు.కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి రిజర్వేషన్లు సాధించాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా జేఏసీ నాయకులు నీల నాగరాజు,కుంబాల లక్ష్మణ్,సాప శివరాములు,కొత్తపల్లి మల్లన్న,రాజేందర్,వినోద్ నాయక్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు టై, బెల్టు, బ్యాడ్జిలు అందజేత

ఘట్కేసర్, మండలం రిపోర్టర్ శ్రీనివాస్ (శుభోదయం న్యూస్ )



ఘట్కేసర్ మండలంలోని ఏదులాబాద్ ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం పూర్వ విద్యార్థులైన పాపి రెడ్డి జిహెచ్ఎం ప్రదీప్ కుమార్ లు తమ వంతు సహకారంగా ఎదులాబాద్(బాలుర,బాలికల) ఉన్నత, ప్రాథమిక పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులకు టై, బెల్టు, బ్యాడ్జిలు అందజేశారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము చదువుకున్న పాఠశాలల విద్యార్థులకు ఉడతాభక్తిగా సహాయం అందించటం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం వారిని ఉపాధ్యాయులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బి రాములు (జిహెచ్) కృష్ణకుమారి హెచ్ ఎం సుధాకర్ హెచ్ డబ్ల్యు హెచ్ ఎం భవానీ పాల్గొన్నారు.

## తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికైన మాజీ ఎంపీ బీబీ పటేల్ ను సన్మానిస్తున్న పలువురు

బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్):



తెలంగాణ రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన జహీరాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యులు బిబి పాటిల్ ను ఘనంగా సన్మానించిన బీర్కూర్ వీరశైవ లింగాయత్ సమాజ సభ్యులు. ఈ కార్యక్రమంలో ఆనంద్ పటేల్,మారుతి పటేల్,రాజశేఖర్ పవన్ దౌతాపురం, పద్మ రాజేందర్,శంకరప్ప తదితరులు పాల్గొన్నారు.

## నీటి శుద్ధి కేంద్రాన్ని ప్రారంభించిన బీఆర్ఎస్ నాయకులు కంఠారెడ్డి తిరుపతి రెడ్డి

రామాయంపేట (శుభోదయం న్యూస్):



మెదక్ జిల్లా రామాయంపేట మండలం కోమటిపల్లి తెలంగాణ మోడల్ పాఠశాలలో శుక్రవారం నాడు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మెదక్ నియోజకవర్గ ఇంచార్జి కంఠారెడ్డి తిరుపతిరెడ్డి విద్యార్థులకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని సంకల్పంతో తన సొంత ఖర్చులతో సుమారు లక్ష రూపాయలు వేచించి నీటి శుద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రారంభించారు.విద్యార్థులు ఒక గొప్ప సంకల్పంతో ముందుకు సాగి విజయం సాధించాలని దిశా నిర్దేశం చేశారు,తాను కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరానని,తన లక్ష్యం ఎమ్మెల్యే కావాలని ఉందని దాన్ని సాధించడమే లక్ష్యంగా పెట్టుకున్నానని తెలిపారు.ఈ కార్యక్రమంలో అయన వెంట మాజీ మున్సిపల్ చైర్మన్ జితేందర్ గౌడ్,సొసైటీ చైర్మన్ అందే కొండల్ రెడ్డి స్థానిక మాజీ కౌన్సిలర్లు, బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# రామగుండం నీ జాగిరి కాదు, పరిపాలన చేతకాని ఎమ్మెల్యే

**రాత్రికి రాత్రి 42 గుళ్లను కూల్చివేశారు**
**బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి**

గోదావరిఖని టౌన్, రిపోర్టర్-
(శుభోదయం న్యూస్):




రామగుండం రామగుండం నీ జాగిరి కాదు, రాత్రికి రాత్రే నలభై రెండు పోచమ్మ గుడులను కూల్చడం అవివేకమని మక్కన్ సింగ్ ఠాకూర్ పై భారతీయ రాష్ట్ర సమితి రాష్ట్ర నాయకులు వ్యాల హరీష్ రెడ్డి ఆరోపించారు. శుక్రవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్లో ఆయన మాట్లాడారు. రామగుండంలో ఇష్టం ఉన్నట్లు కూలగొట్టడం తప్ప, వేరే అభివృద్ధి ఏం జరగలేదు అన్నారు. రామ గుండం ఎమ్మెల్యే అరాచ కాలను చట్టం ముందు ఉంచుతామని, తమాషాలు చేస్తే ఈ ప్రాంత ప్రజలు తోలు తీస్తారన్నారు. ఎవరైనా ప్రశ్నిస్తే బెదిరించడం, పేద ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం పద్ధతి మార్చుకోవాలన్నారు. ఇకముందు అరాచక పనులు చేస్తే ప్రజలు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. డబ్బులు దండుకోవడం, స్కాములు చేయడం, ఇండ్లను కూల్చడం, గుడిలను కూల్చడం పరిపాలన కాదన్నారు ప్రజలకు ఉపయోగ పనులు చేయాలన్నారు. అక్రమాలు చేసి తప్పించుకోలేరన్నారు. రానున్న రోజుల్లో మీరు, మీ అనుచరులు, మిమ్ములను, మీకు సహకరిస్తున్న పోలీసులు ఎవరు తప్పించుకోలేరన్నారు. అన్యాయాలు చేసినవారు ఈ పొక్కులు దాక్కున్న చట్టం ముందు దోషులుగా నిలబడతారన్నారు.రామగుండం నియోజకవర్గం లో మూడు లక్షల మంది ఉన్నారని వారికి ఉపయోగ పనులు చేయాలని హితవు పలికారు. ఈ విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ కార్పొరేటర్ ఐత శివ కుమార్, మెరుగు చంద్ర మొగిలి,కృష్ణ స్వామి, పొలాడి శ్రీనివాస్ రావు, అనుముల కళావతి, పరుశ స్వాతి, మడిశెట్టి రవీందర్, అల్లి గణేష్, బూరుగు వంశీక్రిష్ణ, బోట్ల పోషం,రొడ్డ సంపత్, నడిపల్లి సాయి,గౌర్రె శంకర్, గౌర్రె నర్సింగ్,పోయిల రవి, అంగోత్ శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మా వాటా మాకు కావాలి

**బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలి.**
**రాజకీయ పార్టీలు బీసీల పట్ల తమ చిత్తశుద్ధి నిరూపించుకోవాలి.**
**లోకల్ బాడీస్ అడిషనల్ కలెక్టర్ మధుమేహన్ కి వినతిపత్రం..**

తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్,
(శుభోదయం న్యూస్), నవంబర్ 21:



బీసీ జేఏసీ ఆధ్వర్యంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ కి వినతి పత్రం అందజేసిన నాయకులు.అనంతరం మాట్లాడుతూ జనాభా దామాషా ప్రకారం బీసీ రిజర్వేషన్లు కేటాయించిన తర్వాతే,ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్ళాలి.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీల్లో భాగంగా కామారెడ్డి డిక్లరేషన్ ప్రకటించింది,దానికి అనుగుణంగా బీసీల వాటా బీసీలకు కల్పించిన తర్వాతే స్థానిక ఎన్నికలు జరపాలని,పార్టీ గుర్తులు లేని సర్పంచ్ ఎన్నికల్లో పార్టీల పరంగా రిజర్వేషన్లు కేటాయిస్తామని మాయమాటలు చెప్పి బీసీలను నయవంచన చేస్తున్నారన్నారు.అసెంబ్లీలో పెట్టిన బిల్లుని ఆమోదించాల్సిన గవర్నర్ పెండింగ్ లో పెట్టడం,కేంద్ర ప్రభుత్వం అయిన బీజేపీ బీసీలను నిర్లక్ష్యం చేస్తుందని,దీనికి తోడు అగ్ర వర్ణాల నాయకుడైన కిషన్ రెడ్డి,రామచందర్ రావ్ లు పార్టీ పరంగా టికెట్లు ఇస్తామని చెప్పడం వారి నిరంకుశ ధోరణిని తెలియచేస్తుందన్నారు.స్థానిక ఎన్నికల్లో అగ్రవర్ణాల పెత్తనమే లక్ష్యంగా కుట్రలు చేస్తున్నారని,రాజ్యాంగ పద్ధతిలో బీసీలకు జనాభా దామాషా ప్రకారం 9వ షెడ్యూల్లో చేర్చి స్థానిక సంస్థల ఎన్నికల్లో సీట్లు కేటాయించాలన్నారు.లేని పక్షంలో పెద్ద ఎత్తున తెలంగాణ ఉద్యమం తరహాలో నిరసనలు వ్యక్తం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ నాయకులు నీల నాగరాజు,కుంబాల లక్ష్మణ్,సాప శివరాములు,కొత్తపల్లి మల్లన్న,బాజ లలిత,మంజుల,రాజేందర్,రమేష్,విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇండ్లస్థలాలు, అక్రిడిటేషన్లు, హెల్త్ కార్డులివ్వాలి

**టీ డబ్ల్యూ జె ఫ్ రాష్ట్ర కార్యదర్శి బి. దయాసాగర్...**

సంగెం, (శుభోదయం న్యూస్):



నియోజకవర్గంలోని అర్హులైన జర్నలిస్టులందరికీ డబుల్ బెడ్ రూం లు ఇవ్వాలి. రాష్ట్రంలోని జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్ అన్నారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ టీడబ్ల్యూజేఎఫ్ వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణికి వినతిపత్రం ఇచ్చారు. అనంతరం టీ డబ్ల్యూ జే ఎఫ్ వరంగల్ జిల్లా ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్ మాట్లాడుతూ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వడం ద్వారా సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలి. జర్నలిస్టుల అక్రిడిటేషన్ల గడువుపొడగించడంతో గత ఏడాదిన్నర కాలంగా స్టిక్కర్లతో నడుస్తున్నాయన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 25 వేల మందికి అక్రిడిటేషన్ కార్డులున్నాయని, పర్మినెంట్ కార్డులు లేకపోవడంతో ప్రభుత్వ కార్యాలయాలు, అధికారిక కార్యక్రమాల్లో విధుల నిర్వహణకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. రాష్ట్ర, జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కమిటీలను వెంటనే ఏర్పాటు చేసి కొత్త కార్డులు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో దాదాపు 40 వేల హెల్త్ కార్డులు ఉన్నాయని, వీటిని కార్పొరేట్, ప్రయివేటు ఆసుపత్రులు గౌరవించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్ లో కేవలం నిమ్స్ ఆస్పత్రిలో మాత్రమే పాక్షికంగా పనిచేస్తున్నాయని చెప్పారు. ఇతర ఏ ఆసుపత్రులలోనూ వీటితో చికిత్సను అందించడం లేదన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు సర్కారు కొత్త విధానం తేచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నదని, అదే విధానాన్ని జర్నలిస్టులకూ వర్తింపజేయాలని విజ్ఞప్తి చేశారు. కంట్రీబ్యూషన్ మాత్రం ప్రభుత్వమే భరించాలని సూచించారు. జర్నలిస్టుల పై ఇటీవల దాడులు పెరిగాయని, వాటి నిరోధానికి వెంటనే రాష్ట్ర, జిల్లా స్థాయిలో పోలీస్, న్యాయ, రెవెన్యూ, సమాచార, జీఏడీ శాఖలతో కలిపి హైపవర్ కమిటీలను నియమించాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే సర్కారు జీవో ఇచ్చినప్పటికి అమల్లోకి రాలేదని, కార్మిక శాఖ పరిధిలో ఉన్న త్రైపాక్షిక కమిటీలను ప్రకటించి, సమావేశాలు ఏర్పాటు చేయడం ద్వారా కలం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని పేర్కొన్నారు. వరంగల్ నగరంలోని దేశాయిపేటలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన జర్నలిస్టులకు ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రిటైర్డ్ జర్నలిస్టులకు పింఛన్లు, మహిళా జర్నలిస్టులకు రాత్రి పూట రవాణా సౌకర్యం కల్పించాలన్నారు. ఇండ్లస్థలాల సమస్య ఏండ్ల తరబడి పెండింగ్లో ఉంటున్నదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక హైదరాబాద్ లోని వేయి మంది జర్నలిస్టులకు ఇండ్లస్థలాలను కేటాయించిందన్నారు. అందుకు ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డికి జర్నలిస్టుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. కానీ సుప్రీంకోర్టు తీర్పుతో సమస్య మళ్ళీ మొదటికొచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో జర్నలిస్టులకు ఇండ్లస్థలాలు ఇవ్వడానికి ప్రభుత్వం కొత్త విధానం తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. హైదరాబాద్ తో పాటు మున్సిపల్ కార్పొరేషన్లు, జిల్లా కేంద్రాలు, నియోజకవర్గ, మండల కేంద్రాల్లో నివాస సౌకర్యం లేక అనేక ఇబ్బందులు, కష్టాలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి టీడబ్ల్యూజేఎఫ్ దీర్ఘకాలికంగా పనిచేస్తున్నదన్నారు. పాత్రికేయుల అభివృద్ధి, సంక్షేమమే ఏజెండాగా కృషి చేస్తున్నదని పేర్కొన్నారు. జీవో నెంబర్ 239 ద్వారా ప్రభుత్వ గుర్తింపు పొందిందని, వేలాది జర్నలిస్టులు తమ సంఘంలో సభ్యత్వం కలిగి ఉన్నారని స్పష్టం చేశారు. కార్యక్రమం లో టీడబ్ల్యూజేఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షులు పొడేటి అశోక్, కార్యదర్శి చిలువేరు శ్రీకాంత్, జాతీయ కౌన్సిల్ సభ్యుడు అనంతుల రమేష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మచ్చిక వెంకటేశ్వర్లు, ఈర్ల సురేందర్, జిల్లా కోశాధికారి గాయపు రాజు రెడ్డి, జిల్లా నాయకులు కొమ్ము రాజు, విజయ్ భాస్కర్ రెడ్డి, సధిరం కుమార్, కుంటమల్ల అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

## నల్లబెల్లిలో ముదిరాజ్ సంఘం ఆవిర్భావ దినోత్సవం

శుభోదయం నవంబర్ 21



నల్లబెల్లి మండల కేంద్రంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు దామ సాంబయ్య ముదిరాజ్ ఆధ్వర్యంలో తెలంగాణ ముదిరాజ్ 11 వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు పాండవుల రాంబాబు శ్రీశైలం. గుండాల కుమారస్వామి. గోనెల నరహరి. పిట్టల ప్రవీణ్. మేకల రాజయ్య. స్వామి. రవి. రాజేందర్. పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ నూతన భవన నిర్మాణనికి భూమి పూజ చేసిన కాంగ్రెస్ నాయకులు

రామాయంపేట (శుభోదయం న్యూస్) :



మెదక్ జిల్లా రామాయంపేట మండలం అక్కన్నపేట గ్రామంలోని అంగన్‌వాడీ నూతన భవన నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రం నిర్మాణం పూర్తయితే చిన్నారులకు మరింత సౌకర్యవంతమైన వాతావరణం విద్య మార్గదర్శకత కలుగుతుందన్నారు.ఈ అంగన్వాడి నూతన భవన నిర్మాణం త్వరలో పూర్తి అవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు గాజుల రమేష్, కుమార్ సాగర్,శివ ప్రసాద్,గ్రామ కార్యదర్శి సరిత,వినయ్ సాగర్,దారం సంతోష్,అల్లాడి వెంకటేష్,బన్సీ రాథోడ్,జల అశోక్ గ్రామస్థులు పాల్గొన్నారు.

## నిజాయితీ చాటుకున్న విద్యార్థిని సన్మానించిన కంఠారెడ్డి తిరుపతి రెడ్డి

రామాయంపేట (శుభోదయం న్యూస్) :



మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలోని తెలంగాణ మోడల్ స్కూల్ లో ఓ పిల్లాడిని దింపేందుకు వచ్చిన ఓ పేరేంట్ కు సంబంధించిన రెండున్నర లక్షల విలువైన బంగారు ఆభరణాలు అదే మోడల్ స్కూల్ లో ఆరో తరగతి చదువుతున్న హర్షిత్ అనే విద్యార్థికి దొరికాయి.ఆ వస్తువులు మనవి కావు అని వాటిని ఎంతో నిజాయితీగా స్కూల్ అధ్యాపకులకు తిరిగి ఇచ్చిన విషయాన్ని తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నియోజకవర్గ ఇంచార్జి కంఠారెడ్డి తిరుపతి రెడ్డి హర్షిత్ ను శాలువాతో సన్మానించి తన నిజాయితీని అభినందించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల విద్యార్థి దశ నుండి మంచి అలవాట్లు నేర్చుకోవాలని,మనది కానీ వస్తువులను తీసుకోకూడదని శ్రద్ధగా చదువుకొని సమాజంలో మనం ఒక గుర్తింపు పొందాలని, అధ్యాపకులకు,తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాక్షించారు.ఈ కార్యక్రమంలో అయన వెంట స్థానిక నాయకులు,కార్యకర్తలు అధ్యాపకులు పాల్గొన్నారు.

## సుతారిపల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం విజయవంతం

రామాయంపేట (శుభోదయం న్యూస్) :



మెదక్ జిల్లా రామాయంపేట మండలం సుతారిపల్లి గ్రామంలో శుక్రవారం నాడు కాంగ్రెస్ పార్టీ నాయకుడు లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరంను ఏర్పాటు చేశారు.ఈ వైద్య శిబిరంలో గ్రామ ప్రజలకు ఉన్నటువంటి ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకుని వారికి తగు సలహాలు ఇచ్చారు.బీపి షుగర్ థైరాయిడ్ తదితర వ్యాధులకు సంబంధించిన రోగులకు తగిన పరీక్షలు చేసి మోహన్ నాయక్ ఉచితంగా మందులను అందించారు.ఈ ఉచిత వైద్య శిబిరంలో 450 మందికి పైగా ప్రజలు వైద్య సేవలను వినియోగించుకున్నారు.మా గ్రామానికి వచ్చి మా ఆరోగ్య సమస్యలు తెలుసుకొని మందులు ఇచ్చినందుకు గ్రామస్తులు మోహన్ నాయక్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు లీలా గ్రూప్ సభ్యులు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులతో పాటు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేయనున్న జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మంత్రి వివేక్ వెంకటస్వామి

మెదక్ జిల్లా ప్రతినిధి, బాలా గౌడ్ (శుభోదయం న్యూస్):

మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గానికి మంత్రి వివేక్ వెంకటస్వామి వస్తున్నారు అని తెలిపిన ఆవుల రాజిరెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు శనివారం నాడు నర్సాపూర్ పట్టణంలోని శ్రీ సాయి కృష్ణ గార్డెన్స్‌లో మధ్యాహ్నం రెండు గంటలకు నిర్వహించనున్న కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీతో పాటు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఇంచార్జ్ మంత్రి శ్రీ వివేక్ వెంకటస్వామి విచ్చేస్తున్నారని నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు భారీ ఎత్తున హాజరు కావాలని ఆయన పిలుపునిచ్చారు. డిసెంబర్లో జగనన్న స్థానిక సంస్థ ఎన్నికలను కాంగ్రెస్ పార్టీకి సంబంధించినటువంటి సర్పంచ్ ఎంపీటీసీ జెడ్పిటిసి అభ్యర్థులను గెలిపించుకొని విధంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అందరం కృషి చేయాలని ఆయన కాంగ్రెస్ పార్టీ నాయకులకు విజ్ఞప్తి చేశారు గత పది సంవత్సరాలలో చేయలేని టిఆర్ఎస్ ప్రభుత్వం రెండు సంవత్సరాలలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో అభివృద్ధి తెలంగాణ రాష్ట్రాన్ని చేసిందని గత రెండు సంవత్సరాల నుంచి తెలంగాణ రాష్ట్రంలో సర్పంచ్ ఎంపీటీసీ జెడ్పిటిసి అభ్యర్థులు లేకున్నా కూడా ఎంతో సమన్వయంగా గ్రామాలను కూడా అభివృద్ధి చేసినటువంటి గ్రామ కార్యదర్శులు వారికి పత్రిక ముఖంగా కృతజ్ఞతలు తెలుపుతున్నామని ఆయన తెలియజేశారు వచ్చే నెల డిసెంబర్లో స్థానిక సంస్థ ఎన్నికలు నిర్వహించడంలోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారని స్థానిక సంస్థ ఎన్నికలు అయిన తర్వాత తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఒక్క గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేసే ప్రయత్నంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నదని రానున్న రోజుల్లో ఇందిరమ్మ పరిపాలన సర్పంచ్ జెడ్పిటిసి ఎంపీటీసీ కాంగ్రెస్ పార్టీకి సంబంధించినటువంటి నాయకులకు అండగా నిలిచి వారి గెలుపు కోసం అందరం కృషి చేయాలని ఆయన తెలియజేశారు ఎటువంటి విభేదాలు లేకుండా వారి గ్రామాల అభివృద్ధి కోసం ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త జెడ్పిటిసి ఎంపీటీసీ కాంగ్రెస్ పార్టీకి సంబంధించినటువంటి నాయకులకు అండగా నిలిచి వారి గెలుపు కోసం అందరం కృషి చేయాలని ఆయన తెలియజేశారు ఎటువంటి విభేదాలు లేకుండా వారి గ్రామాల అభివృద్ధి కోసం ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త గెలుపు కోసంఎంతో కృషి చేయాలని ఆయన తెలియజేశారు ప్రతిపక్ష నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం పై వినలేని ఆరోపణలు చేసిన కూడా అలాంటి ఆరోపణలను పట్టించుకోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అంటే ఇందిరమ్మ పరిపాలనని చాటిచెప్పే విధంగానే ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త కర్తవ్యం గా పార్టీ కోసం అందరం పాటు ఉండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకునే విధంగా అందరం అటు పడాలని ఆయన కాంగ్రెస్ కార్యకర్తలను కోరుతున్నానని తెలియజేశారు నేడు శనివారం రోజు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీతో పాటు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఇన్చార్జ్ మంత్రి వెంకటస్వామి గారి కార్యక్రమాన్ని నర్సాపూర్ శ్రీ సాయి కృష్ణ గార్డెన్లో జరుగుతున్న కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నరసాపూర్జరుగుతున్న కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తలను కోరుతున్నానని ఆయన తెలియజేశారు.



# హానికరమైన బయో మెడికల్ వ్యర్థాలను ఏజెన్సీ కి అప్పగించాలి

**రామగుండం నగరపాలక సంస్థ కమిషనర్ జె.అరుణ శ్రీ**

రామగుండం మండలం, రిపోర్టర్- (శుభోదయం న్యూస్):

హానికరమైన బయో మెడికల్ వ్యర్థాలను బహిరంగ ప్రదేశాలలో పడ వేయకుండా కాలుష్య నియంత్రణ మండలి ఆద్వర్యంలో పని చేస్తున్న ఏజెన్సీకి అప్పగించాలని ఆసుపత్రి నిర్వహకులను అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణశ్రీ కోరారు. ఈ మేరకు డి ఎం హెచ్ ఓ తో కలిసి స్థానిక ప్రభుత్వ సింగరేణి , ప్రయివేటు ఆసుపత్రుల నిర్వాహకులతో శుక్రవారం ఎన్ టి పి సి మిలీనియం హాల్ లో సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ వాడిన సిరంజీలు ,ప్లాస్టర్ , దూది తదితర ప్రమాదకర వ్యర్థాలను సాధారణ చెత్తలో పడవేస్తే చెత్త తొలగించేటప్పుడు మున్సిపల్ సిబ్బందికి హాని జరిగే అవకాశం ఉన్నందున ఈ నిర్లక్ష్యాన్ని తీవ్రంగా పరిగణించి సదరు ఆసుపత్రి నిర్వహకుల పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. డి ఎం హెచ్ ఓ వాణిశ్రీ మాట్లాడుతూ బయో మెడికల్ వ్యర్థాలను కాలుష్య నియంత్రణ మండలి ఆద్వర్యంలో పని చేస్తున్న



వెంకట రమణ ఇన్సినరేటర్స్ కు మాత్రమే అప్పగించాలని అన్నారు. సదరు ఏజెన్సీ నిర్వాహకులు క్రమం తప్పకుండా ఆసుపత్రుల నుండి బయో మెడికల్ వ్యర్థాలను సేకరించాలని అన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన ఆసుపత్రుల లైసెన్సులను రద్దు చేస్తామని అన్నారు. ఈ సంధర్భంగా బయో మెడికల్ వ్యర్థాలను వేరు చేసి పసుపు , ఎరుపు నీలం డబ్బాల్లో వేయడంపై అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో అడిషనల్ కమిషనర్ మారుతి ప్రసాద్, డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి ప్రభుత్వ సింగరేణి ఎన్ టి పి సి ఆసుపత్రుల వైద్యాధికారులు ప్రయివేటు ఆసుపత్రుల నిర్వాహకులు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రతినిధులు నగర పాలక సంస్థ సానిటేషన్ విభాగం అధికారులు సిబ్బంది ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదమా ? హత్యా ? మాజీ సర్పంచ్ మృతి పై అనుమానాలు!!

గద్వాల్, జిల్లా ప్రతినిధి -రమేష్ (శుభోదయం న్యూస్) :

జోగులాంబ గద్వాల జిల్లా, కేటీదొడ్డి మండలం, నందిన్నె గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ చిన్న భీమరాయుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటన సాధారణ రోడ్డు ప్రమాదం కాదని, ఇది ముమ్మాటికి హత్యేనని మృతుడి కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

దీంతో పోలీసులు ఈ కోణంలో దర్యాప్తును వేగవంతం చేశారు.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. చిన్న భీమరాయుడు తన యూనికార్న్ బైక్ పై గద్వాల నుంచి తన స్వగ్రామం నందిన్నెకు వెళ్తుండగా జాంపల్లి వద్ద ఈ దారుణ సంఘటన జరిగింది. ఒక బొలెరో వాహనం ఏపీ 39 3068 వెనుక నుంచి వచ్చి చిన్న భీమరాయుడు వాహనాన్ని బలంగా ఢీ కొట్టింది. ప్రమాదం జరిగిన తర్వాత బొలెరో వాహనం ఆయన్ను సుమారు 250 మీటర్ల దూరం వరకు ఈడ్చుకెళ్లినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఈ ఘటనలో చిన్న భీమరాయుడు తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందారు. ప్రమాదం అనంతరం బొలెరో వాహనం నడిపిన వ్యక్తి వెంటనే ఆ ప్రాంతం నుంచి పరారయ్యాడని సాక్షులు పేర్కొన్నారు.



**ప్రమాదంపై అనుమానాలు ఉన్నాయి : కుటుంబ.సభ్యులు**

ఘటనా స్థలానికి చేరుకున్న చిన్న భీమరాయుడు అన్న పెద్ద భీమరాయుడు ఘటనపై తీవ్ర అనుమానాలు వ్యక్తం చేశారు. "ఇది కేవలం రోడ్డు ప్రమాదం కాదని, మా తమ్ముడిని ఎవరో ఉద్దేశపూర్వకంగానే హత్య చేసి రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించే ప్రయత్నం చేశారు," అని ఆయన అనుమానం వ్యక్తం చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. రాజకీయ నాయకుల పరామర్శ చిన్న భీమరాయుడు మృతి విషయం తెలుసుకున్న గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, బీఆర్ఎస్ (బి ఆర్ఎస్) నాయకుడు బాసుహోన్మంతు వెంటనే మృతుడి స్వగ్రామానికి చేరుకున్నారు. వారు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరిపించి, నిందితులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించేలా చూస్తామని కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు.

**కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో పోలీసుల దర్యాప్తు**

మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. బొలెరో వాహనం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, కర్నూల్ జిల్లా, గోనెగండ్ల గ్రామానికి చెందినదిగా గుర్తించారు. ఈ ఘటన హత్యా లేక రోడ్డు ప్రమాదమా అనే కోణంలో పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. ఘటన వెనుక ఏమైనా వ్యక్తిగత కక్షలు లేదా రాజకీయ కారణాలు ఉన్నాయా అనే అంశాలపై దృష్టి సారించి, పరారీలో ఉన్న బొలెరో డ్రైవర్ కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.

## నియోజకవర్గం 30 ఏళ్లు వెనక్కి పోతుంది

**హైదరాబాద్ :** ఒక పార్టీలో కొనసాగుతూ, ముఖ్యమంత్రిని కలవకపోతే నియోజకవర్గం 30 ఏళ్లు వెనక్కి పోతుందని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం కోసమే తాము ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి గెలుపొందిన కృష్ణమోహన్ రెడ్డి, అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ నేపథ్యంలో సభాపతి ఆయనకు నోటీసులు జారీ చేయగా, ఆయన వివరణ ఇచ్చారు.పార్టీ మారిన అంశంపై తాను స్వయంగా రెండుసార్లు విచారణకు హాజరయ్యానని ఆయన వెల్లడించారు. తనను అడిగిన ప్రశ్నలన్నింటికి సమాధానం ఇచ్చినట్లు తెలిపారు. నియోజకవర్గంలో అభివృద్ధి పనులు జరగాలంటే ముఖ్యమంత్రిని కలవడం తప్పనిసరి అని ఆయన అభిప్రాయపడ్డారు. వ్యక్తిగత పనుల కోసం తాను ఎప్పుడూ ముఖ్యమంత్రిని కలవలేదని ఆయన స్పష్టం చేశారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు పార్టీలకు అతీతంగా ఓట్లు వేస్తారని ఆయన అన్నారు. పార్టీ ఫిరాయింపు అనేది పూర్తిగా సభాపతి విచక్షణపై ఆధారపడి ఉంటుందని, తీర్పు తనకు అనుకూలంగానే ఉంటుందని ఆశిస్తున్నానని అన్నారు.

## మొగలైయికోటలో అయ్యప్ప మహా పడిపూజ

అనంతగిరి నవంబర్ 21: (శుభోదయం న్యూస్):



స్వామియే శరణం అయ్యప్ప.అయ్యప్ప శరణం స్వామియే..శరణం శరణం అయ్యప్ప శరణం అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో మండల పరిధిలోని మొగలాయి కోట గ్రామం మారుమ్రోగింది.ఆ గ్రామానికి చెందిన మామిడి వెంకటేశ్వర్లు,రాధా,కన్నెస్వామి మామిడి గోపి,అనూష,ఉపేందర్,తేజాల ఆధ్వర్యంలో స్వగృహంలో అయ్యప్పస్వామి మహాపడి పూజ మహోత్సవం అంగ రంగ వైభవంగా నిర్వహించారు.మల్లికార్జున్ గురుస్వామి,శ్రీనివాస్ గురుస్వామి,రమేష్ గురుస్వామి,నరసింహారావు గురుస్వామి, గురువారెడ్డి గురుస్వామి నేతృత్వంలో జరిగిన పూజా కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు భారీ సంఖ్యలో పాల్గొని అయ్యప్ప నామ స్మరణం,భజన పాటలు,భక్తి గీతాలను ఆలపించారు.అయ్యప్ప స్వాములు పాటలు పాడుతూ,నృత్యాలు చేస్తూ అయ్యప్ప స్వామిని కీర్తిస్తూ మహా పడిపూజ కార్యక్రమం నిర్వహించారు.అయ్యప్ప స్వామికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు.18 పడి మెట్లకు పూజలు చేశారు.అనంతరం, స్వాములకు, భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## నందిన్నె మాజీ సర్పంచ్ భౌతిక కాయాన్ని సందర్శించిన బాసు హనుమంతు నాయుడు

గద్వాల్, జిల్లా ప్రతినిధి -రమేష్ (శుభోదయం న్యూస్) :



శుక్రవారం కె.టీ.దొడ్డి మండలం నందిన్నె గ్రామ మాజీ సర్పంచ్ చిన్న భీమ రాయుడు సాయంత్రం జాంపల్లి దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు.... విషయం తెలుసుకున్న వెంటనే గద్వాల లోని లిజిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నందు మార్చురీ లో ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి,కుటుంబ సభ్యులను పరామర్శించి,తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## యాక్సిడెంట్.. మాజీ సర్పంచ్ మృతి!!

గద్వాల్, జిల్లా ప్రతినిధి -రమేష్ (శుభోదయం న్యూస్) :



గద్వాల జిల్లా కేటీదొడ్డి మండలం నందిన్నె గ్రామ మాజీ సర్పంచ్ చిన్న భీమారాయుడు రోడ్డు ప్రమాదంలో మరణించారు . ధరూర్ మండలం జాంపల్లి సమీపంలో బొలెరో వాహనం అతడిని ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతిచెందాడు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని ఆస్పత్రికి తరలించారు. దీంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. పలువురు నాయకులు సంతాపం తెలిపారు

## గామపంచాయతీ ఎన్నికల రిజర్వేషన్ ప్రక్రియపై కలెక్టర్ ఆదేశాలు

**సిద్దిపేట :** గ్రామపంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లపై జిల్లా కలెక్టర్ కె. హేమావతి పంచాయతీ శాఖ అధికారులు, సిబ్బందిరి తగు ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధన మేరకు జిల్లాలో గల 508 గ్రామపంచాయతీలు, 4508 వార్డులలో రిజర్వేషన్ ప్రక్రియను చేపట్టాలని సూచించారు. గ్రామపంచాయతీ ఎన్నికలలో ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల కొరకు 2011 సెన్సెస్ మరియు బీసీ రిజర్వేషన్ల కొరకు ూఇఇఖఅ 2024 ప్రకారం మొత్తం 50% ఉంచకుండా రిజర్వేషన్ ప్రక్రియ ఆయా డివిజన్ల ఆర్డీవోల నేతృత్వంలో చేపట్టాలని అన్నారు. గ్రామ వార్డు సభ్యుల రిజర్వేషన్ ూఇఇఖఅ ప్రకారం చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో జెడ్పి సీఈఓ రమేష్, డిపిఓ విజయ్ కుమార్, సిద్దిపేట గజ్వేల్ ఆర్డీవోలు సదానందం, చంద్రకళ, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, డివిజనల్ పంచాయతీ అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీలు తదితరులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణ, రామానాయుడు స్టూడియోలకు బిగ్ షాక్

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లో ఫేమస్ స్టూడియోస్ అయిన అన్నపూర్ణ, రామానాయుడు స్టూడియోలకు ఉఊఓఅ షాక్ ఇచ్చింది. ట్రేడ్ లైసెన్స్ ఫీజు పేరుతో భారీగా పన్ను ఎగవేతలకు పాల్పడినట్లు గుర్తించిన అధికారులు రెండు స్టూడియోలకు కూడా నోటీసులు ఇచ్చారు. స్టూడియోలు చూపించిన విస్తీర్ణం కంటే నిజానికి చాలా పెద్దవిగా ఉన్నట్లు గుర్తించారు. వ్యాపార విస్తీర్ణాన్ని కావాలనే తక్కువగా చూపిస్తూ ఏళ్లుగా తక్కువ ఫీజులు చెల్లిస్తున్నట్లు తెలిపారు.స్టూడియోలు ఉన్న విస్తీర్ణం కంటే తక్కువగా చూపిస్తూ ట్రేడ్ లైసెన్స్ ఫీజు తక్కువగా చెల్లిస్తున్నారంటూ బల్దియా అధికారులు నోటీసులు జారీ చేశారు. వాస్తవానికి అన్నపూర్ణ స్టూడియోస్ రూ.11.52 లక్షలు చెల్లించాల్సి ఉండగా కేవలం రూ.49 వేలు మాత్రమే చెల్లిస్తోంది. లక్షా 92 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో బిజినెస్ చేస్తూ కేవలం 8,100 చదరపు అడుగులే చూపిస్తున్నారు. అలాగే, రామానాయుడు స్టూడియో రూ.2.73 లక్షలు చెల్లించాల్సి ఉండగా... కేవలం రూ.7,600 మాత్రమే చెల్లించినట్లు అధికారులు గుర్తించారు. 68,000 చదరపు అడుగుల్లో వ్యాపారం చేస్తూ కేవలం 1900 చదరపు అడుగులకు మాత్రమే ట్యాక్స్ ప్లే చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. అయితే, స్టూడియోస్ చాలా పెద్దవిగా ఉండడంతో పే చేయాల్సిన ట్రేడ్ లైసెన్స్ ఫీజులో భారీ తేడా ఉన్నట్లు స్పష్టంగా కనిపించింది.



## నయనతారకు మాత్రమే ఎలా సాధ్యం!

హీరోయిన్ గా కెరీర్ మొదలుపెట్టి 22 సంవత్సరాల తర్వాత కూడా చేతి నిండా సినిమాలు అది కూడా కథానాయికగానే అంటే ఆశ్చర్యం కాదు షాక్ కలిగించే విషయం. నయనతార ఎందుకు లేడీ సూపర్ స్టార్ అయ్యిందో అర్థం చేసుకోవాలంటే తన డిమాండ్ చూస్తే సరి. ప్రస్తుతం తన నుంచి రాబోతున్నవి ఒకటి రెండు కాదు ఏకంగా తొమ్మిది చిత్రాలున్నాయి. ఇంకా కొత్తవి సైన్ చేయడానికి కాల్ షీట్లు లేక వెయిటింగ్ లో పెట్టింది. ఇటీవలే బాలకృష్ణ, దర్శకుడు గోపిచంద్ మలినేని కాంబోలో తెరకెక్కబోయే పీరియాడిక్ యాక్షన్ గ్రాండియర్ లో తననే తీసుకున్న సంగతి తెలిసిందే. నాలుగోసారి బాలయ్యతో జట్టు కట్టడం పట్ల ఫ్యాన్స్ హ్యాపీగా ఉన్నారు. చిరంజీవితో చేసిన మన శంకరవరప్రసాద్ గారు జనవరి సంక్రాంతికి విడుదల కానుంది. యష్ టాక్సిక్ ఇప్పటికే సగ భాగం షూటింగ్ పూర్తి చేసుకుని మార్చి రిలీజ్ కు సిద్ధమవుతోంది. వంద కోట్ల బడ్జెట్ తో సుందర్ సి తీస్తున్న మూకుతి అమ్మన్ 2 (అమ్మోరు తల్లి సీక్వెల్) ని కేవలం తన పేరు మీదే బిజినెస్ చేస్తున్నారు. సగం ఓటిటి హక్కుల ద్వారానే రికవర్ అయిపోతుందట. ఇవి కాకుండా డియర్ స్టూడెంట్స్ – పాట్రియాట్ అనే మలయాళం మూవీస్ తో పాటు మన్నన్ గట్టి సిన్స్ 1960, హాయ్, రక్కయి అనే తమిళ సినిమాలు నిర్మాణ దశలో ఉన్నాయ్. ఇవన్నీ 2026లోనే థియేటర్ ప్రేక్షకులను పలకరిస్తాయి. ఒకపక్క శ్రీలీల, రష్మిక మందన్న లాంటి యంగ్ హీరోయిన్స్ దూసుకుపోతున్న టైంలోనూ నయనతార ఇంత డిమాండ్ లో ఉండటం విశేషం.

## మహాలక్ష్మిగా అలరిస్తా..

రామ్ పోతినేని, భాగ్యశ్రీ బోర్సే జంటగా నటించిన సినిమా 'ఆంధ్ర కింగ్ తాలూకా'. మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్న దీనికి మహేష్ బాబు పి దర్శకత్వం వహిస్తున్నారు. ఉపేంద్ర ఆన్-స్క్రీన్ సూపర్‌స్టార్ పాత్రను పోషిస్తున్నారు. ఈ చిత్రం ఈనెల 27న థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సే మీడియాతో ముచ్చటించింది. 'కాంత' సినిమాలోని నా పర్ఫార్మెన్స్‌కి అద్భుతమైన రెస్పాన్స్ రావడం చాలా ఆనందంగా అనిపించింది. ప్రేక్షకులు నటిగా నాలో ఉన్న పొటెన్షియల్ చూశారు. చాలా అద్భుతమైన రెస్పాన్స్ ఇచ్చారు. ఇది ఆరంభం మాత్రమే. ఇందులో నేను మహాలక్ష్మి క్యారెక్టర్‌లో కనిపిస్తాను. తను కాలేజ్ గోయింగ్ గర్ల్. హీరో సాగర్‌తో ప్రేమలో ఉంటుంది. కథలో నా క్యారెక్టర్ చాలా ఇంపార్టెంట్. ఈ క్యారెక్టర్ ఆడియన్స్ గుర్తుపెట్టుకునేలా ఉంటుంది. అభిమానం అనేది డివైన్ ఎమోషన్. నేను నార్త్ నుంచి సౌత్‌కి వచ్చినప్పుడు ఇక్కడ అభిమానుల అభిమానం చూసిన తర్వాత ఒక స్టార్‌ని ఎంత గొప్పగా ఆరాధిస్తారో, ప్రేమిస్తారో ప్రత్యక్షంగా చూశాను. అది నిజంగా చాలా గొప్ప ఎమోషన్. ఎలాంటి రిలేషన్ లేకుండా, పరిచయం లేకుండా ఒక వ్యక్తిని అంతలా ఎలా అభిమానిస్తారు అనిపించేది. దర్శకుడు ఈ కథ చెప్పిన తర్వాత ఆ ప్రశ్నకు సమాధానం దొరికింది. ఉపేంద్రతో ఒక కాంబినేషన్ సీన్ ఉంది. ఇందులో ప్రేమ కథ చాలా స్వచ్ఛంగా ఉండబోతుంది. 'నువ్వుంటే చాలు, చిన్ని గుండెలో' పాటలు.. ప్రేమలో ఉన్న గొప్ప ఎమోషన్‌ని చూపించాయి. రామ్‌తో నటించడం అమేజింగ్ ఎక్స్‌పీరియన్స్.





## మీరు చీకట్లోనే బతకండి


బాలీవుడ్ స్టార్ హీరోయిన్ శిల్పాశెట్టి భర్త రాజ్ కుంద్రా దంపతులపై రూ. 60 కోట్ల మోసం కేసు నమోదైన విషయం తెలిసిందే. దీపక్ కోఠారీ అనే వ్యాపారవేత్త ఫిర్యాదు మేరకు జూహు పోలీస్ స్టేషన్‌లో వారిపై కేసు రిజిస్టర్ చేశారు. ఈనేపథ్యంలో.. శిల్పాశెట్టి సోషల్ మీడియాకు కాస్త దూరంగా ఉంటూ.. అధ్యాత్మి పాదయాత్రలో పాల్గొంది. దీంతో శిల్పాశెట్టిపై ఎన్నో విమర్శలు వచ్చాయి. 'కేసులు ఉన్నోళ్లు ఇప్పుడు పాదయాత్రలు చేసి ఇమేజ్ క్లీన్ చేసుకుంటున్నారా?' అంటూ కామెంట్స్ చేస్తున్నారు. అలాగే ఈ దంపతులను ఏకీపారేస్తున్నారు. గత కొద్ది కాలంగా ఈ సంఘటనపై పలు వార్తలు వస్తుండటంతో.. నెటిజన్లు విమర్శలు చేయడం మొదలెట్టారు. ఈక్రమంలో.. తాజాగా, ఈ విషయంపై శిల్పాశెట్టి భర్త రాజ్ కుంద్రా స్పందించి స్ట్రాంగ్‌గా ఇచ్చిపడేశారు. ఈ మేరకు ట్విట్టర్ ద్వారా ఓ పోస్ట్ పెట్టారు. "చీకట్లోనే బతకాలనుకునేవాళ్లు ఎప్పటికీ ఆరోపణలు చేస్తూనే ఉంటారు. ట్రోల్ చేస్తూ జీవితం గడపాలనుకునేవాళ్లు ఒకరోజు తెలుసుకుంటారు. ఆరోపణలు అంటే సత్యం కాదు. సనాతన ధర్మానికి నిలబడటం మీకు ఇబ్బంది కలిగిస్తే సమస్య మీలోనే ఉంది. చట్టం తన పని చేస్తుంది. స్క్రీన్‌షాట్‌లు తీసుకుని పోస్ట్‌లు పెట్టుకుంటూ జీవితం గడపండి" అని రాసుకొచ్చాడు. దీంతో ఈ పోస్ట్ చూసిన నెటిజన్లు రకరకాల కామెంట్లు చేస్తున్నారు. తప్పులు చేయడం ఎందుకు.. మాటలు పడటం ఎందుకు మళ్లీ జనాలను తిట్టడం ఎందుకని అంటున్నారు. అలాగే చేసే తప్పులన్నీ చేస్తూ సమర్థించుకోవడం ఒకటని మండిపడుతున్నారు.

## ఆ రోజే రెబల్ సాంగ్ రిలీజ్..

డార్లింగ్ ప్రభాస్ వరుస సినిమాలు చేస్తున్నాడు. హను రాఘవపూడితో 'ఫౌజీ', సందీప్‌రెడ్డి వంగాతో 'స్పిరిట్', నాగ్ అశ్విన్‌తో 'కల్కి 2898 ఏడీ' సీక్వెల్, ప్రశాంత్ నీల్‌తో 'సలార్ 2', మారుతితో 'ది రాజాసాబ్' సినిమాలు చేసుకుంటూ పోతున్నాడు. వీటిలో ది రాజాసాబ్ ఈ ఏడాది డిసెంబర్‌లో రిలీజవుతుందని మొదట్లో ప్రకటించారు. కానీ, పలు కారణాల రీత్యా దాన్ని వాయిదా వేశారు. సంక్రాంతి సందర్భంగా జనవరి 9న విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. ది రాజాసాబ్ నుంచి ఇప్పటివరకు టీజర్, ట్రైలర్ మాత్రమే చూశారు. ఇప్పుడు ఫస్ట్ సాంగ్ రాబోతుందని అప్‌డేట్ వదిలారు. నవంబర్ 23న రెబల్ సాంగ్ రిలీజ్ కానుందని సోషల్ మీడియాలో వెల్లడించారు

**విజిల్ కొట్టించేలా..**

ఈ పాట మీతో విజిల్ కొట్టించేలా ఉంటుందంటూ ప్రభాస్ పోస్టర్ కూడా షేర్ చేశారు. అందులో ప్రభాస్ ఫుల్ ఎనర్జీతో అదిరిపోయే స్టెప్పులు వేస్తున్నట్లు కనిపిస్తోంది. దీంతో ఈ పాట కోసం అభిమానులు ఆతృతగా ఎదురు చూస్తున్నారు. ది రాజా సాబ్ మూవీ విషయానికి వస్తే ఇందులో నిధి అగర్వాల్, మాళవికా మోహన్, రిద్ధి కుమార్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్, కృతీ ప్రసాద్ నిర్మిస్తున్నారు. తమన్ సంగీతం అందిస్తున్నాడు.



## క్లైమాక్స్ చూసి షాక్ అవుతారు

అఖిల్ రాజ్, తేజస్విని జంటగా నటించిన సినిమా 'రాజు వెడ్స్ రాంబాయి'. ఈటీవీ విన్ ఒరిజినల్స్ ప్రొడక్షన్ ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తోంది. డా.నాగేశ్వరరావు పూజారి సమర్పణలో డోలాముఖి సుబల్టర్న్ ఫిలింస్, మాన్ సూన్స్ టేల్స్ బ్యానర్స్ పై వేణు ఊడుగుల, రాహుల్ మోపిదేవి నిర్మించారు. సాయిలు కంపాటి దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని నేడు (శుక్రవారం) వంశీ నందిపాటి ఎంటర్‌టైన్‌మెంట్స్, బన్నీ వాస్ వర్క్స్ బ్యానర్స్ పై వంశీ నందిపాటి, బన్నీ వాస్ థియేట్రికల్ రిలీజ్‌కు తీసుకొస్తున్నారు. ఈ నేపథ్యంలో మేకర్స్ నిర్వహించిన ఈ చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు ముఖ్యఅతిథిగా హాజరైన హీరో కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ, 'హీరో అఖిల్ బాగా నటించాడు, తేజస్వినీ మన పొరుగు అమ్మాయి అనేంత సహజంగా ఉంది. డైరెక్టర్ సాయిలును చూసినప్పుడు అతనిలో నిజాయితీ కనిపించింది. ఈ మూవీ ట్రైలర్ చూస్తుంటే ప్రతి షాట్ కొత్తగా అనిపించింది. నేను చాలా దారుణాలు విన్నాను. కానీ వీళ్లు వచ్చి సినిమా క్లైమాక్స్ గురించి చెప్పినప్పుడు షాక్ అయ్యాను. నాలాగే ప్రేక్షకులూ షాక్ అవుతారు' అని తెలిపారు.

